


# విజయభాను





విశాఖపట్నం, గురువారం 01-08-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 280 పేజీలు : 8 వెల : 1 రూపాయి




## విశాఖ విమానాశ్రయంలో గవర్నర్ బిశ్వభూషణ్‌కు ఘన స్వాగతం

### స్వాగతించిన కలెక్టర్, నేవీ, పోలీసు అధికారులు

విశాఖపట్నం: విశాఖపట్నం ఎయిర్ పోర్టులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ బిశ్వభూషన్ హరిచందన్‌కు జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్, నగర పోలీసు కమీషనర్ ఆ.కె. మీనా, నేవీ అధికారులు రియర్ అడ్మిరల్ సంజయ్ దత్, ఇతర పోలీసు అధికారులు, తదితరులు బుధవారం ఘనంగా స్వాగతం పలికారు. ఆయన విశాఖ ఎయిర్‌పోర్టు నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి ఐ.ఎన్.ఎస్. డేగకు చేరుకొని అక్కడ నేవీకి సంబంధించిన హెలీకాప్టర్లు, విమానాలను బయటి నుండే సందర్శించారు. నేవీ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు గూర్చి నేవీ అధికారులు గవర్నర్‌కు వివరించారు. అనంతరం ఐ.ఎన్.ఎస్. డేగ నుండి బయలుదేరి నేవల్ డాక్‌యార్డుకు చేరుకొని సందర్శించారు. అనంతరం అక్కడ నుండి బయలుదేరి ఈస్ట్రన్ నేవల్ కమాండ్ హెడ్ క్వార్టర్స్‌కు చేరుకుని నేవీ అధికారులతో సమావేశమయ్యారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్, రియర్ అడ్మిరల్ సంజయ్ దత్, ఆర్.కె.మీనా, డి.సి.పి.లు, ఆర్డీఓ తేజ్ భరత్, తదితర అధికారులు పాల్గొన్నారు.



## నురగల్ల పరవళ్ల గోదారమ్మ

**నిలిచిన రాకపోకలు .. విలీన మండలాల్లోనూ వరద ప్రవాహం**

**ఏలూరు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్**

**బాధితుల తరలింపునకు పడవలు, లాంచీలు ఏర్పాటుల**



పోలవరం: పశ్చిమగోదావరి జిల్లా పోలవరంలో గోదావరి నది పరవళ్లు తొక్కుతోంది. భద్రాచలంలో గోదావరి నీటిమట్టం 39 అడుగులకు చేరుకున్నందున దిగువన వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతోంది. పోలవరం ప్రాజెక్టు ఎగువన కాఫర్ డ్యాం వద్ద 28

తరువాయి 2లో..

## కేఫ్ కాఫీ డే వ్యవస్థాపకుడు సిద్ధార్థ మృతి

బెంగళూరు: కనిపించకుండా పోయిన కేఫ్ కాఫీ డే వ్యవస్థాపకుడు, కర్నాటక మాజీ సీఎం ఎస్ఎం కృష్ణ అల్లుడు వీజీ సిద్ధార్థ మృతిచెందారు. రెండు రోజులక్రితం మంగుళూరులోని నేత్రావతి నది వద్ద అతను కనిపించకుండా పోయిన విషయం తెలిసిందే. స్థానిక పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు. సిద్ధార్థ ఆచూకీ కోసం నేవీ హెలికాప్టర్, ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. మంగళూరులోని హొయిజ్ బజార్ సమీపంలో నేత్రావతి నదిలో సిద్ధార్థ మృతదేహాన్ని గుర్తించారు.

కేఫ్ కాఫీ డే వ్యవస్థాపకుడు సిద్ధార్థ సోమవారం అదృశ్యమైన విషయం తెలిసిందే. అయితే కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరక్టర్స్‌కు ఆయన ఓ లేఖ రాశాడు. లాభాలు సృష్టించే వ్యాపార నమోనాను తయారు చేయలేకపోయినందుకు చింతిస్తున్నట్లు ఆ లేఖలో అతను భావోద్వేగాన్ని వ్యక్తం చేశాడు. ఎంత కష్టపడినా.. లాభాలు రాలేకపోయాయన్నాడు. నా సాయశక్తులా బిజినెస్ అభివృద్ధి కోసం ప్రయత్నించాను, కానీ నాపై నమ్మకం ఉంచిన వారిని ఆదుకోలేకపోతున్నాను, ఇన్నాళ్లు ఆ వత్తిడి తీసుకుని పనిచేశా, కానీ ఇప్పుడు ఆ వత్తిడి తట్టుకోలేను, షేర్లను కొనుగోలు చేయాలని ఓ పార్ట్నర్ వత్తిడి తెస్తున్నాడని సిద్ధార్థ తన లేఖలో తెలిపాడు. ఇండియాలో అతిపెద్ద కాఫీ షాపులు ఉన్న సంస్థ కేఫ్ కాఫీ డే. దేశవ్యాప్తంగా మొత్తం 1750 కేఫ్‌లు ఉన్నాయి. మలేషియా, నేపాల్, ఈజిప్టు లాంటి దేశాల్లోనూ కేఫ్ కాఫీ డే షాపులు ఉన్నాయి. ఈ ఏడాది మార్చిలో సిద్ధార్థ వార్తల్లోకి వచ్చాడు. మైండ్‌ట్రీలో ఉన్న అతని షేర్లను ఎల్అండ్‌టీకి అమ్మేశాడు. రెండేళ్ల క్రితం కూడా కేఫ్ కాఫీ డే ఓనర్ ఇంట్లో ఆదాయపన్ను శాఖ అధికారులు కూడా దాడి చేశారు. డాక్యుమెంట్లను ఐటీ అధికారులు సీజ్ చేశారు. సుమారు 650 కోట్ల వరకు అతను రహస్యంగా దాచిపెట్టినట్లు వాళ్లు గుర్తించారు. ప్రతి ఆర్థిక లావాదేవీ బాధ్యత



తనదే అని బోర్డ్ ఆఫ్ డైరక్టర్లకు రాసిన లేఖలో సిద్ధార్థ పేర్కొన్నాడు. చట్టం తననే దోషిగా చిత్రీకరించాలని చెప్పాడు.

### కాఫీ కింగ్ సిద్ధార్థ ప్రస్థానం.. 6 కోట్ల నుంచి 2,500 కోట్లకు

కాఫీ అంటే టక్కున గుర్తొచ్చేది కాఫీ డే. చిన్న స్థాయిగా ప్రారంభమైన కాఫీ డే.. ప్రస్తుతం అంతర్జాతీయ బ్రాండ్లలో ఒకటి. కాఫీ డే గ్లోబల్ బ్రాండ్‌గా మారడానికి కేఫ్ కాఫీ డే

తరువాయి 2లో..

## సమన్యాయం కోసమే కొత్త చట్టాలు



అమరావతి: అధికారంలోకి వచ్చిన తొలి నాళ్లలోనే మేనిఫెస్టోలోని అన్ని అంశాలను అమలు చేస్తున్నామని మంత్రి మోపిదేవి వెంకట రమణ అన్నారు. నవరత్నాల ద్వారా మేలు చేస్తామని వివరించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ సమన్యాయం జరగాలని ప్రభుత్వం కొత్త చట్టాలను తీసుకు వచ్చిందని వ్యాఖ్యానించారు. నామినేటెడ్ పదవులు, పనుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం సాహసోపేత నిర్ణయమన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగాలు, స్థానిక పరిశ్రమల్లో 75 శాతం రిజర్వేషన్లతో యువతకు ఉద్యోగ భద్రత కలుగుతుందని తెలిపారు. రైతులకు

తరువాయి 2లో..

## ఆశయబలమే జనసేన పార్టీ

- దేశం మొత్తం మనవైపు చూసేలా చేస్తా
- సమర్థత లేని నాయకత్వం వల్లే అధోగతి
- అమలుచేయలేని హామీలు ఎందుకు?
- జనసేన అధినేత పవన్ కల్యాణ్



అమరావతి: ఎన్నికల్లో ఏ తప్పులు చేశామో గుర్తించాలని కార్యకర్తలకు జనసేన అధినేత పవన్‌కల్యాణ్ సూచించారు. సమర్థత లేని నాయకుల వల్లే ఎన్నికల్లో ఓడిపోయామని ఆయన వ్యాఖ్యానించారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని జనసేన నాయకులు, కార్యకర్తలతో పవన్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

తరువాయి 2లో..

## అడిగేవాళ్లెవరూ లేరనా..?

**ఎందుకీ దాష్టీకం? .. ఏఎన్ఎంలపై పోలీసు కిరాతకం**

**తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు**



అమరావతి: ఉద్యోగుల తొలగింపు ఎందుకు? కొత్త వాళ్లను నియమించడం ఎందుకని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వాటికే ఉద్యోగాల కల్పన అని పేరు పెట్టుకోవడమేంటో అర్థం కావడం లేదన్నారు. పొరుగు సేవల ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామంటూ ఎందుకు హామీలిచ్చారని ప్రశ్నించారు.

తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని.. గ్రామ, వార్డు సచివాలయ పోస్టుల్లో తమకే ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏఎన్ఎంలు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఆందోళన పలు చోట్ల ఉద్రిక్తతకు దారితీసిన విషయం తెలిసిందే. ఏఎన్ఎంల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై చంద్రబాబు ట్విటర్‌లో స్పందించారు. హామీలు నెరవేర్చాలని అడిగితే ఇంత దారుణంగా వ్యవహరిస్తారా? మహిళలని కూడా చూడకుండా కర్కశంగా వ్యవహరిస్తారా? అడిగేవాళ్లే లేరనుకుంటున్నారా? అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక్క ఉద్యోగం ఊడగొట్టకుండా హామీలు నెరవేర్చాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రజలు కష్టాలు చెప్పుకోవడానికి వస్తుంటే 144 సెక్షన్ పెట్టుకుంటారా? ఇది సీఎం ఇల్లా? లేక లోటస్‌పాండ్ లాంటి ప్రైవేటు రాజభవనమా? అని చంద్రబాబు ట్విటర్‌లో ప్రశ్నించారు.




## కొత్త అసెంబ్లీ ఎందుకు నిర్మించకూడదు?

**వారసత్వ కట్టడాల బాధ్యత ప్రభుత్వానిదే హైకోర్టు**



హైదరాబాద్: ఎర్రమంజిల్ భవనం కూల్చివేత అంశంపై హైకోర్టులో బుధవారం వాదనలు జరిగాయి. పాత రాష్ట్రాలే కొత్తగా అసెంబ్లీలు నిర్మించుకున్నాయన్న ధర్మాసనం.. పోరాడి సాధించుకున్న రాష్ట్రం కొత్త అసెంబ్లీని ఎందుకు నిర్మించుకోకూడదని పిటిషనర్ తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. అయితే, ప్రధానంగా ఎర్రమంజిల్‌లో భవనాలు వారసత్వ కట్టడాల పరిధిలోనే ఉన్నాయని.. వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది నళిన్ కుమార్ వాదించారు.

తరువాయి 2లో..





ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన మధుసూదన్‌రెడ్డికి శుభాభినందనలు తెలియజేసిన వైఎస్ఆర్ స్టూడెంట్ యూనియన్, విశాఖపట్నం పార్లమెంట్ ప్రెసిడెంట్ బి.కాంతారావు, స్టూడెంట్ లీడర్స్ ఆర్.జాని, చుక్క క్రాంతి కిరణ్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నూతనంగా ఏడు రీచ్‌ల్లో ఇసుక త్రవ్వకాలు ఇసుక పంపిణీకి 8 రీచ్‌లు

### ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి

కాకినాడ : జిల్లాలో పర్యావరణ అనుమతులు పొందిన ఏడు నూతన రీచ్‌ల్లో ఇసుక త్రవ్వ కాలకు అనుమతిస్తూ జిల్లా కలెక్టర్ డి.మురళీదర్ రెడ్డి ఉత్తర్వులు ఇచ్చారు. కపిలేశ్వరపురం మండలంలోని కపిలేశ్వరం రీచ్‌లో 19,691 క్యూబిక్ మీటర్లు, కోరుమిల్లి 2(ఓపెన్ రీచ్) లో 45,095 క్యూబిక్ మీటర్లు, కొత్తపేట-కేదార్లంక లో 33,276 క్యూబిక్ మీటర్లు, ఐ.పోలవరం మండలంలోని పశువుల్లంక-2లో 24,278 క్యూబిక్ మీటర్లు, ఆత్రేయపురం మండలంలోని ఆత్రేయపురం-2 రీచ్ లో 35,770 క్యూబిక్ మీటర్లు, పి.గన్నవరం మండలంలోని పి.గన్న వరంలో 21,294 క్యూబిక్ మీటర్లు, అలాగే జొన్నలంక రీచ్ లో 21,625 క్యూబిక్ మీటర్లు ఇసుస త్రవ్వకాలు చేపట్ట వచ్చునని కలక్టర్ ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. ప్రస్తుత వరద పరిస్థితులను గమనించి పరిస్థితులకు అను గుణంగా పుండే రీచ్ లలో త్రవ్వకాలను అను మతించాలని అధికారులకు కలక్టర్ సూచిం చారు.

జిల్లాలో కపిలేశ్వరపురం మండలం కోరుమిల్లిలో పని చేస్తున్న ఇసుక రీచ్ కు అదనంగా ఈ ఏడు రీచ్ లు పని చేసి జిల్లా లోని ప్రజల ఇసుక అవసరాల కోసం వినియోగిం చాలని సంబంధిత సబ్ కలక్టర్, ఆర్.డి.ఓ.లకు కలెక్టర్ సూచించారు.

## జాతీయ మెడికల్ కమిషన్ బిల్లును రద్దు చేయాలని నిరసన



నల్లబ్యాడ్జిలతో నిరసన తెలియజేస్తున్న ప్రైవేటు వైద్యులు

నర్సీపట్నం : జాతీయ మెడికల్ కమీషన్ బిల్లును పార్లమెంటులో ఆమోదాన్ని వ్యతిరేకిస్తూ నర్సీపట్నంలో ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు బుధవారం నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం ఐఎంఎ భవనంలో బిల్లుకు నిరసనగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నర్సీపట్నం ఐఎంఎ నర్సీపట్నం సెక్రటరీ మారుతి కృష్ణ మాట్లా డుతూ జాతీయ మెడికల్ కమిషనర్ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన బిల్లులో పొందుపరిచిన నిర్ణయాలను వ్యతిరేకిస్తూ నర్సీపట్నంలో ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు అందరూ కలసి నల్లబ్యాడ్జీలు ధరించి సమా వేశాన్ని ఏర్పాటు చేసుకొని నిరసన తెలియ జేశామన్నారు. ఆమోదయోగ్యం కానీ అంశాలను బిల్లులో పొందుపరిచి పార్లమెంట్‌లో ఆమోదిం చడం జరిగిందన్నారు. ముఖ్యంగా నెక్స్ ఎక్సమ్, మినిట్ పిజి ఎగ్జాం, బ్రిడ్జ్ కోర్సు, కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్స్‌కు గాని, ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో సీట్లు విషయం గాని, వీటిలో ఎక్కడ పారదర్శకత లేకుండా పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నియంత్రణలో జరిగే ఇటువంటి పరిస్థితి ఉండడం వలన రాష్ట్రానికి వైద్య పరంగా ఉండే అన్ని విషయాల్లోనూ చాలా అన్యాయం జరుగుతుందన్నారు.

నర్సీపట్నం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) తరఫున దీన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కావున వెంటనే ఈ బిల్లును రద్దు చేయాలని కోరారు.

ఈ సమా వేశంలో సీనియర్ వైద్యులు డాక్టర్లు రాజశేఖర్, సూర్యనారాయణ, యక్కల రామ కృష్ణ, మడ్డు వెంకటరమణ, శ్రీదేవి, రామచంద్ర, యపరెడ్డి శ్రీవాస్, సుర్ల నాయుడు బాబు, నాగేశ్వరరావు, వైద్యులు పాల్గొన్నారు.

### స్పందనలో ఫిర్యాదుతో

## బోరు పునరుద్ధరణ

యలమంచిలి రూరల్ : పట్టణంలోని కొత్తపేట కాలనీ శివా లయం వీధిలో మూడు నెలల క్రితం పాడైన బోరు స్పందన ఆర్జీతో పునరుద్ధరణకు నోచుకుంది. జరిగిన స్పందన కార్య క్రమంలో భాగంగా మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు దత్తాత్రేయ ఆరు సమస్యలపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బోరు మరమ్మత్తు చేయాలని పెట్టిన ఆర్జీతో మున్సిపల్ అధికారులు స్పందించడంతో బోరును పునరుద్ధరించేందుకు మరమ్మత్తులు పనులు చేపట్టారు. నిత్యం వందలాది మందికి ఈ బోరు తాగునీటిని అందించేది. వేసవిలో సైతం పుష్కలంగా తాగునీటిని అందించే ఈ బోరు రెండు నెలల క్రితం పాడవటంతో మున్సిపల్ అధికారులు తమకేమి పట్టనట్టు వదిలేశారు. దీంతో దత్తాత్రేయ స్పందన కార్యక్రమంలో పెట్టిన ఆర్జీతో పునరుద్ధరణకు నోచుకోవడం విశేషం.

## పచ్చదనం పరిశుభ్రత అందరి బాధ్యత



మొక్కలు నాటుతున్న దృశ్యం

నాతవరం : పచ్చదనం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని బిజెపి యువ మోర్చా మండల అధ్యక్షుడు సబ్బీ కుమారస్వామి అన్నారు. బుధవారం మండలంలోని జిల్లేడిపూడి పాఠశాల ఆవ రణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రకృతి విలయ తాండవాల నుంచి కాపాడేందుకు మొక్కలు నాటడం అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న మానవ అవసరాల దృష్ట్యా చెట్లు తరిగిపోవడంతో తుపానులు ప్రకృతి భీభత్సలు చోటు చేసుకుంటున్నాయన్నారు. పుట్టిన రోజులు, పెళ్లి రోజులు, ప్రత్యేక దినాల్లో విరివిగా మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఛైర్మన్ గజ్జి మహాలక్ష్మి, హెచ్‌ఎం ప్రసాద్, టీచర్ లాలం పద్మ, కె.శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లకు దరఖాస్తుల ఆహ్వానం

రావికమతం : మండలంలో 60 ఏళ్లు వయస్సు ఉండి, తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు పింఛన్‌కు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ రామచంద్రమూర్తి తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గతంలో 65 ఏళ్లు నిండిన వారు మాత్రమే పింఛన్‌కు అర్హులు కాగా తాజాగా ఈ వయస్సును 60 ఏళ్లకు కుదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.ఈ మేరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఇప్పటికే వివిధ గ్రామాల నుంచి వంద దరఖాస్తులు వచ్చాయన్నారు. కాగా మండలంలో 352 మంది గ్రామ వాలంటీర్ల ఎంపిక పూర్తయిందని, జాబితాను ప్రభుత్వానికి పంపామన్నారు. అక్కడి నుంచి ఆమోదం రాగానే వలంటీర్లకు నియామక ఉత్తర్వులు అందిస్తామన్నారు. ఎంపికైన వారికి ఆగస్టు 5 నుంచి 10వ తేదీ వరకు మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ ఉంటుందన్నారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

కోటవురట్ల : గ్రామాలను శుభ్రంగా ఉంచేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో పారిశుద్యం మెరుగు పరిచేందుకు కసరత్తు చేస్తున్నారు. వర్షాకాలం కావడంతో పారిశుద్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఎంపిడిఒ సువర్ణరాజు తెలిపారు. పల్లెల్లో చెత్తను సేకరించి చెత్త సంపద కేంద్రాలను తరలించేందుకు చెత్త తరలించే రిక్షాలు మండల కేంద్రానికి వచ్చాయని తెలిపారు.

త్వరలోనే వాటిని గ్రామాలకు అందిస్తా మన్నారు. పల్లెల్లో డ్రైనేజీలను శుభ్రం చేయించారు. పారిశుద్యం మెరుగుపరిచేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

మొదటి పేజీ తరువాయి

## కేఫ్ కాఫీ డే వ్యవస్థాపకుడు సిద్ధార్థ మృతి

(సీసీడీ) వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ అల్లుడు వీజీ సిద్ధార్థ కృషి ఎనలేనిది. 60 ఏండ్ల సిద్ధార్థ.. కర్ణాటకలోని చిక్‌మంగళూరు జిల్లాలో జన్మించారు. ఈయన కుటుంబం దాదాపు 140 ఏండ్లుగా కాఫీ తోటల వ్యాపారంలో ఉండటం.. సిద్ధార్థను అదే వ్యాపారంలోకి తీసుకెళ్లింది.

కాఫీ పంట పండిస్తున్న కుటుంబంలో జన్మించిన సిద్దార్థ.. ప్రారంభంలో స్టాక్ ట్రేడింగ్ సంస్థలో పనిచేశారు. ఆ తర్వాతి క్రమంలో కాఫీ వ్యాపారాన్ని ప్రారంభించి అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రపంచ స్థాయి బ్రాండ్‌గా తీర్చిదిద్దడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. యుక్త వయస్సులో భారత సైన్యంలో చేరాలనుకున్న ఆయన.. మంగళూరు యునివర్సిటీలో ఎకనమిక్స్‌లో డిగ్రీ పట్టా పొందిన తర్వాత ముంబైలోని పెట్టుబడుల బ్యాంక్‌లో పనిచేశారు. 1984లో కర్ణాటకలోని చిక్‌మంగళూరు జిల్లాలో కాఫీ తోటలను ఏర్పాటుచేశారు. అప్పటికే ఆయన కుటుంబం కాఫీ తోటల వ్యాపారంలో సేవలు అందిస్తున్నది. ఆ తర్వాతి క్రమంలో 1993లో అమల్గమేటెడ్ బీన్ కంపెనీ(ఏబీసీ) పేరుతో కాఫీ ట్రేడింగ్ కంపెనీని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే ఇండియన్ కాఫీ కింగ్‌గా పేరు తెచ్చుకున్నారు. ఆసియాలోనే అతిపెద్ద కాఫీ ఎస్టేట్ యజమానిగా సిద్ధార్థ నిలిచారు.

25 ఏండ్ల కాఫీ డే ప్రస్థానంలో సిద్దార్థ కీలక పాత్ర

అప్పట్లో వార్షిక టర్నోవర్ రూ.6 కోట్లు కాగా, ప్రస్తుతం ఇది రూ.2,500 కోట్లు దాటింది. మొత్తం కాఫీ డే ఆస్తుల విలువ రూ. 18,000 కోట్లు పైనే. రిటైల్‌గా కాఫీని అందించాలనే ఉద్దేశంతో 1994లో బెంగళూరులోని బ్రిగేడ్ రోడ్డులో తన కేఫ్ కాఫీ డే పేరుతో తన తొలి అవుట్‌లెట్‌ను ప్రారంభించారు. ప్రస్తుతం ఇది దేశంలో అతిపెద్ద కాఫీ షాప్ కలిగిన సంస్థగాను, 200 నగరాల్లో 1,750 కేఫ్‌లను ఏర్పాటు చేసింది. వీటిలో కౌలాలంపూర్, ఇతర దేశాలకు కూడా విస్తరించింది. 2015లో స్టాక్ మార్కెట్లో లిస్టైంది కూడా. వ్యాపార విస్తరణలో భాగంగా సిద్దార్థ..ఐటీ రంగంలోకి ప్రవేశించడానికి గ్లోబల్ టెక్నాలజీ వెంచర్ లిమిటెడ్ పేరుతో ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేశారు. అలాగే ఆర్థిక సేవలు అందించడానికి సివాన్ సెక్యూరిటీస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను నెలకొల్పారు. 1999లో ఐటీ వెటరన్ అశోక్ సూటా, సుబ్రోటో బాగ్చి, రోస్టో రావనన్, కేకే నటరాజన్‌తో కలిసి మైండ్‌ట్రీని ఏర్పాటు చేశారు. మైండ్‌ట్రీని మౌలిక దిగ్గజం ఎల్ అండ్ టీ కొనుగోలు చేయడంతో ఆయన వాటా కింద రూ.3,200 కోట్ల నిధులు వచ్చాయి. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను కాఫీ డే రూ.122.32 కోట్ల ఆదాయంపై రూ.67.71 కోట్ల నష్టాన్ని చవిచూసింది. ఆయనకు భార్య మాళవిక, ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరు కూడా కంపెనీ బోర్డు సభ్యులుగా వ్యవహరిస్తున్నారు.

సిద్ధార్థ లేఖపై కాఫీ డే బోర్డు దర్యాప్తు

కేఫ్ కాఫీ డే యజమాని వీజీ సిద్ధార్థ రాసినట్లుగా వెలుగులోకి వచ్చిన వివాదాస్పద లేఖపై దర్యాప్తు నిర్వహించనున్నట్లు ఆ కంపెనీ బోర్డు వెల్లడించింది. తాను నిర్వహించిన లావాదేవీల గురించి బోర్డు, అడిటర్లు, సీనియర్ మేనేజ్‌మెంట్‌కు తెలీదని ఆ లేఖలో ఆయన పేర్కొన్న సంగతి తెలిసిందే. ఆ అంశంపై బోర్డు విచారణ చేపట్టనుంది. సిద్ధార్థ మరణం అనంతరం కాఫీ డే బోర్డు సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే ప్రస్తుత పరిణామాలపై ముందుకెళ్లడానికి న్యాయ సలహాల కోసం సిరిల్ అమర్‌చంద్ మంగళ్‌దాస్ సంస్థను బోర్డు నియమించింది.

బోర్డు తాత్కాలిక ఛైర్మన్‌గా ఎస్వీ రంగనాథ్ నియామకం.

చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా నితిన్ బాగ్మనేను నియమిస్తున్నట్లు బోర్డు సభ్యులు సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గతంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నిర్వహించిన బాధ్యల నిర్వహణ కోసం బోర్డు తాత్కాలిక ఛైర్మన్, సీఓఓ, సీఎఫ్ఓలతో ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పాటు. అలాగే ఆస్తుల అమ్మకం ద్వారా అప్పులను తగ్గించుకోవడంపై ఉన్న అవకాశాలను ఈ కమిటీ పరిశీలిస్తుంది. సోమవారం రాత్రి అనుమానాస్పదంగా కనిపించకుండా పోయిన వీజీ సిద్ధార్థ మృతదేహాన్ని బుధవారం ఉదయం నేత్రావతి నదిలో గుర్తించారు. పరిస్థితులు క్లిష్టంగా మారాయని, తానొక విఫల వ్యాపారినని పేర్కొంటూ మరణించడానికి ముందు సిద్ధార్థ రాసిన లేఖ బయటకు వచ్చిన సంగతి తెలిసిందే.

## నురగల్ల పరవల్ల గోదారమ్మ

మీటర్ల మేర నీటిమట్టం ఉన్నట్టు అధికారులు వెల్లడించారు. కొత్తూరు కాజ్‌వే పైకి 5 అడుగుల మేర నీరు చేరుకుంది. ప్రధాన రహదారుల పైకి నీరు చేరుకుంటుండడంతో ఎగువ గ్రామాలకు పూర్తిస్థాయిలో రాకపోకలు నిలిచిపోయాయి. వరద మరింతగా పెరిగితే 19 గ్రామాల ప్రజలు బయటకు రాలేని పరిస్థితి ఏర్పడుతుంది. విలీన మండలాల్లోనూ వరద ప్రవాహం కొనసాగుతోంది. వేలేరుపాడు, ఎడవల్లి, బాలపల్లి గ్రామాల్లోకి వరదనీరు చేరుకుంది. కట్కూరు తదితర పంచాయతీల్లో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. కుకునూరు వద్ద 39.5 మీటర్లకు వరద నీటి మట్టం చేరుకుంది. పలుచోట్ల పంట పొలాలు వరద నీటిలో మునిగాయి. మరోవైపు ఏలూరు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు.

ధవళేశ్వరం వద్ద పెరిగిన నీటి మట్టం

తూర్పుగోదావరి జిల్లా దేవీపట్నం వద్ద గోదావరి వరద తీవ్ర రూపం దాల్చడంతో పోచమ్మగండి వద్ద వరదనీరు ఇళ్లలోకి చేరింది. తొయ్యేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం నీట మునిగింది. తొయ్యేరు - ఎ.వీరవరం మధ్య రహదారిపై వరదనీటి ప్రవాహం కారణంగా 36 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ధవళేశ్వరం ఆనకట్ట వద్ద నీటిమట్టం 8.4 అడుగుల ఎత్తుకు చేరింది. గోదావరి హారతి పంటు ధవళేశ్వరం బ్యారేజీ వద్దకు కొట్టుకొచ్చింది. గానుగులగొంది, ఏనుగులగూడెం గ్రామాలు నీటమునగగా.. ముంపు గ్రామాల్లో బాధితుల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు పడవలు, రెండు లాంచీలు ఏర్పాటుచేశారు.

## ఆశయబలమే జనసేన పార్టీ

.. తనకు ఎలాంటి స్వార్థం లేదని.. అదే ఉంటే 10 మందితో వెళ్లి ఏదైనా పార్టీలో కలిసేవాణ్ని అని వ్యాఖ్యానించారు. 2014లో కొంత మంది పార్టీని విలీనం చేయాలని కోరారని.. దానికి తాము ఒప్పు కోలేదని పవన్ చెప్పారు.

జగన్ ఆ విషయం ముందే చెప్పాల్సింది!

తిత్లీ తుపాను సమయంలో సీఎం జగన్ తన పాదయాత్రలో భాగంగా ఉత్తరాంధ్రలోనే ఉన్నా పట్టించుకోలేదని విమర్శించారు. జగన్ మద్యపాన నిషేధం అమలు చేయలేరని.. మహిళలు ఆందోళన చేసే చోట్ల మద్యం దుకాణాలు వద్దని ఆయన సూచించారు. సంపూర్ణ మద్యపాన నిషేధం వల్ల అనర్థాలు వస్తాయన్నారు. ప్రజలు కోరుకున్నప్పుడే అది సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. పింఛను ఏటా రూ.250 పెంచుతామని ముందే చెప్పాల్సిందని.. అమలు చేయలేని హామీలు ఇవ్వడమెందుకని పవన్ ప్రశ్నించారు. కష్ట సాధ్యమైన హామీలు ఇచ్చిఉంటే తమ పార్టీ కూడా గెలిచేదన్నారు. అసెంబ్లీలో నాయకులు కొట్టుకోవడం ఒక్కటే తక్కువని ఆయన విమర్శించారు.

ఎవరు నా వాళ్లో అర్థమైంది

తమ దగ్గర డబ్బు లేదని.. కేవలం ఆశయ బలంతో వచ్చిన పార్టీ జనసేన అని పవన్ చెప్పారు. ఏదో ఒకరోజు దేశం మొత్తం మనవైపు చూసేలా చేస్తానని ఆయన వ్యాఖ్యానించారు. తాను బతకడానికి అవసరమైన డబ్బు ఉందని, దానికి ఇబ్బందేం లేదన్నారు. కానీ రాత్రిపూట నిద్రించే సమయంలోనూ, ఒంటరిగా ఉన్నప్పుడూ మనస్సాక్షి తనను చంపేసేదన్నారు. సమాజంలో తప్పులు జరుగుతున్నప్పుడు.. ఇన్ని అభిప్రాయాలు, పోరాటం చేయగలిగే ధైర్యం ఉండి కూడా వెనక్కి వెళ్లిపోవడమేంటని అనిపించేదన్నారు. చాలా మంది నేతలు తమ సీటు గెలిచి గిఫ్ట్‌గా ఇస్తామని తనతో చెప్పుండేవారని.. అలా గిఫ్ట్‌గా ఇవ్వడానికి రాష్ట్రం కేకు ముక్క కాదన్నారు. ఎన్నికల్లో తాను ఓడిపోవడం మంచిదైందని.. దీని వల్లే ఎవరు తన వాళ్లో అర్థమైందని పవన్ వ్యాఖ్యానించారు.

## సమన్యాయం కోసమే కొత్త చట్టాలు

స్థిరీకరణ నిధి, కౌలు రైతులకు భరోసాగా కొత్త చట్టం, పాఠశాల ఫీజుల నియంత్రణ చట్టం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని వివరించారు. పరిశ్రమల్లో స్థానిక యువతకు రిజర్వేషన్లు కల్పించే అంశంపై కొందరు విమర్శలు చేసినా దీని వెనుక విశాలమైన దృక్పథం అర్థం చేసుకోవాలన్నారు.

## కొత్త అసెంబ్లీ ఎందుకు నిర్మించకూడదు?

ఈ వాదనలు కొనసాగుతున్న సందర్భంలో హైకోర్టు ధర్మాసనం పిటిషనర్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేసింది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి ప్రస్తుతం ఉన్న అసెంబ్లీ భవనం అవసరాలకు సరిపోవడం లేదని ప్రభుత్వం చెబుతోంది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొత్త అసెంబ్లీ నిర్మిస్తామని అంటోంది. ఈ తరుణంలో కొత్త అసెంబ్లీ భవనం నిర్మిస్తే తప్పేంటి? ఒక సుదీర్ఘ పోరాటం తర్వాత తెలంగాణ ప్రత్యేక గుర్తింపు సాధించుకుంది. కొత్తగా అసెంబ్లీ భవనం ఎందుకు నిర్మించుకోకూడదు? అని ప్రశ్నించింది. పాత రాష్ట్రాలు కూడా కొత్త భవనాలు, నగరాలను నిర్మించుకున్నాయి. అలాంటప్పుడు కొత్త రాష్ట్రం ఎందుకు నిర్మించుకోకూడదో వివరించాలని పిటిషనర్‌ను ప్రశ్నించింది.

దీనిపై నళిన్‌కుమార్ స్పందిస్తూ.. తాము కొత్త అసెంబ్లీ భవనం నిర్మించడంపై ప్రశ్నించడం లేదని.. ఎర్రమంజిల్‌లో ఉన్న చారిత్ర భవనాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెబుతున్నామన్నారు. పురాతన కట్టడాల బాధ్యత ప్రభుత్వానిదని రాజ్యాంగం చెబుతోందని.. గతంలో సుప్రీంకోర్టు కూడా చెప్పిందని గుర్తు చేశారు. మరోవైపు, హెచ్‌ఎండీఏ చట్టంలో ఉన్న నిబంధన 13ను తొలగించినందున ప్రస్తుతం అది వారసత్వ కట్టడాల పరిధిలోకి రాదని ప్రభుత్వం తరపున న్యాయవాది వాదించారు. అసలు హెచ్‌ఎండీఏకు వారసత్వ కట్టడాల జాబితాలో ఉన్న వాటిని తొలగించడం.. కొత్తవి చేర్చడం వంటి అధికారం ఉందో, లేదో చెప్పాలని పిటిషనర్‌కు హైకోర్టు సూచించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# గడప గడపకు ఆదాయపు పన్ను శాఖ

### - ఏడాదిలో ఎ.పి.కు 12 వేల కోట్లు ఆదాయం - ఐదు నిమిషాల్లో రిటర్న్స్ దాఖలు




విశాఖపట్నం : ప్రజలకు సులభతరమైన సేవలు అందించాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్రంలో గడప-గడపకు, మీ ముంగిట ఆదాయపు పన్నుల విభాగం కార్యక్రమంలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆ విభాగం ప్రధాన కమిషనర్ ఎం. భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం వైజాగ్ జర్నలిస్టులు ఫోరమ్ ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన అవగహన సదస్సును ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ఈ సదస్సులో ప్రధాన కమిషనర్‌తో పాటు పలువురు జాయింట్ కమిషనర్లు వేర్వేరు రంగాల నిపుణులు హాజరై ఆదాయపు పన్ను శాఖకు చెందిన అంశాలను తెలియజేశారు.

తొలుత కమిషనర్ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఐదు నిమిషాల్లో ఆదాయపు పన్ను రిటర్న్స్ దాఖలు చేయవచ్చునన్నారు. ఆదాయన్ని బట్టే చెల్లిం చాల్సిన మొత్తం ఆధారపడి ఉంటుందని వివరించారు. అవగాహన ఉంటే ఆదాయపు పన్ను శాఖ రిటర్న్స్‌పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుతం విశాఖ, విజయవాడ కేంద్రాల వేదికగా ఏడాదికి రూ. 12 వేలు కోట్లు ఆదాయం ఆంధ్రప్రదేశ్‌కి లభిస్తుందన్నారు. ప్రతీ ఒక్కరికి సులభతరమైన సేవల కోసం విశాఖలో ఎంవిపి, శంకరమఠం రోడ్డులో తమ కార్యాలయాలు హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటుచేస్తున్నామన్నారు. జాయింట్ కమిషనర్లు మినిచంద్రన్, డి.వి. సుబ్బారావు, టి.వి. గోపికృష్ణ, టాక్స్‌బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.ఎస్. చలం, సభ్యులు వైట్ల శ్రీనివాస్ తదితరులు అవగాయాహన కల్పించే అంశాలను తెలియజేసారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, కార్యదర్శి ఎస్. దుర్గారావులు మాట్లాడుతూ జర్నలిస్టులతో పాటు ప్రజల సౌకర్యార్థం ఆదాయపు పన్ను శాఖ అందిస్తున్న సేవలు తెలియజేయాలని వారు కోరిన మీదట ఈ కార్యక్రమం ఏర్పాటుచేసామన్నారు. సభ్యుల సంక్షేమంలో భాగంగా పలు కార్య క్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తదు పరి విజెఎఫ్ కార్యవర్గం కమిషనర్ భూపాల్‌రెడ్డి ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో విజెఎఫ్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గ సభ్యులు ఎం ఎస్ ఆర్ ప్రసాద్, ఇరోతి ఈశ్వరరావు, గయాజ్, డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అధికార ప్రతినిధి సంజీవ్ జన్మదిన వేడుకలు



భీమునిపట్నం: తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ కమిటీ అధికార ప్రతినిధి మారోజు సంజీవకుమార్ 32వ జన్మదిన వేడుకలు స్థానిక పార్టీ కార్యాలయం లో డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు సమక్షంలో ఘనంగా జరిగాయి. ముందుగా మారోజు సంజీవకుమార్ తో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేయించి స్వీట్స్ పంపిణీ చేశారు. తెలుగు యువత నాయకులు కనకల అప్పలనాయుడు, కంచెర్ల కామేష్ సంజీవకుమార్ కి గజమాలతో సత్కరించారు . ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు మాట్లాడుతూ మారోజు సంజీవకుమార్ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, ఎల్లవేళలా కార్యకర్తలకు అందుబాటులో ఉండి పార్టీ ప్రతిష్టకు విషష్ఠమైన సేవలందించారని గంటా నూకరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీలో ఇంకా ఉన్నతమైన పదవులు అధిరోహించాలని నూకరాజు తెలియజేసారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, కనకల అప్పలనాయుడు, కంచెర్ల కామేష్, సంకురుబోతు జోగారావు, గిడుతూరి శ్రీనివాసరావు, కొక్కిరి అప్పన్న, మట్టా దాసు, సత్తరపు శివ, వాసుపల్లి రాంబాబు, వాసుపల్లి వంశీ, వాసుపల్లి గరగయ్య, రాజగిరి రమణ, దాసరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గీతం విద్యార్థికి ఐఇఇఇ అవార్డు



సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజననీరింగ్ విభాగం తృతీయ సంవత్సరం విద్యార్థి డి.ఎస్.వి.ఎస్. సాగర్‌కు ప్రముఖ వృత్తి నిపుణుల సంస్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ (ఐఇఇఇ) అత్యుత్తమ వలంటీర్ అవార్డుకు ఎంపిక చేసిం ది. ఇంజనీరింగ్ వృత్తిలో నైపుణ్యాలను పెంచడానికి జాతీయ స్థాయిలో ఏర్పాటయిన ఐఇఇఇ గీతం శాఖ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా డిఎస్‌విఎస్ సాగర్ గత మూడేళ్ళలో పలు సాంకేతిక చర్చా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సదస్సులు నిర్వహించడం ద్వారా ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఐఇఇఇ విశాఖ నగర శాఖ ఛైర్మన్ కె.వి.శ్రీరామ్ ఈ అవార్డును ఇటీవల జరిగిన కార్యక్రమంలో సాగర్ అందుకున్నారు. కాగా విద్యార్థిని గీతం ఇ.సి.ఇ విభాగం అధిపతి డాక్టర్ పి.వి.వై.జయశ్రీ, ఐఇఇఇ కార్యదర్శి మహ్మద్ కె.ఎమ్.చిస్టి అభినందించారు.

# ఏయూ న్యాయకళాశాలకు సుప్రీం న్యాయమూర్తి

## జస్టిస్ లావు నాగేశ్వర రావు



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయకళాశాలను సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వర రావు ఆగష్టు 4వ తేదీన సందర్శించనున్నారు.

ఉదయం 10 గంటలకు న్యాయ కళాశాల రూమ్ నెం 28లో నిర్వహించే జస్టిస్ జాస్తి చలమేశ్వర్ ధర్మనిధి ప్రసంగంలో ఆయన 'ఎనలార్జింగ్ లైఫ్ అండ్ లిబర్టీ- జ్యుడీషియల్ ఎక్స్‌పెరిమెంట్స్ అండ్ రిఫ్లక్షన్స్ ఆన్ కాన్స్టిట్యూషనల్ వేల్యూస్'అంశంపై ప్రసంగిస్తారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయ మూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ అడిషనల్ అడ్వకేట్ జనరల్ పి.సుధాకర్ రెడ్డి, రాజ్యసభ పూర్వ సభ్యులు డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తదితరులు పాల్గొంటారు.

ఏయూ న్యాయకళాశాలలో ఆగష్టు 3వ తేదీన ఆచార్య ఎస్.వెంకటరామన్ స్మారక ఉపన్యాసాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీనిలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ 'రూల్ ఆఫ్ లా అండ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్' అంశంపై ప్రసంగిస్తారు. కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పాల్గొంటారు. శనివారం ఉదయం 10.30 గంటలకు ఏయూ న్యాయ కళాశాల రూమ్ నెం 28లో ఈ కార్యక్రమం జరుగుతుంది

# సింహగిరిపై ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతములు

సింహాచలం :శ్రీ వరాహలక్ష్మీనారసింహస్వామి వారి ఆలయంలో ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతములు నిర్వహించనున్నట్లు ఆలయ దేవస్థానం అధికారులు తెలియజేసారు . సామూహిక వారలక్ష్మీవ్రతములు మూడవవారం నాల్గవ వారం (16, 23వ తేదీ) కొండపైన నారసింహ మండపంలో జరపనున్నట్లు తెలిపారు

వ్రతంలో పాల్గొనదలిచిన మహిళా భక్తులకు దేవస్థానం వారు పూజా సామాగ్రి మొత్తం ఉచితంగా అందజేయనున్నారు వ్రతం అనంతరం రైక, గాజులు, పులిహోర, లడ్డు ప్రసాదం ఉచితంగా అందజేయుదరని ఉచిత దర్శనం , భోజనం, కొండపైకి క్రిందకి ఉచిత రవాణా సౌకర్యం ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు ఈ వ్రతంలో పాల్గొనదలిచిన మహిళలు కొండ దిగువ టీటీడీ కళ్యాణమండపంలో గాని కొండపైన సమాచార కేంద్రంలో గాని వారి ఆధార్ కార్డుతో ముందుగా పేరు నమోదు చేసుకోవలసినదిగా అధికారులు కోరారు.

### శ్రీ సింహవల్లీ తాయారు సన్నిధిలో లక్ష కుంకుమార్చన

శ్రావణమాసం పురష్కరించుకొని అప్పన్న ఆలయంలో గల శ్రీ సింహవల్లీ తాయారు అమ్మవారి ఆలయంలో ఐదు శ్రావణ శుక్రవారములు లక్ష కుంకుమార్చన ఆర్జిత సేవ మరియు సహస్ర నామార్చన పూజ జరపనున్నట్టు ఆలయ అధికారులు తెలియజేసారు. ఇందులో పాల్గొన దల్చిన భక్తులు లక్ష కుంకుమార్చనకు 2500 రూ లు, సహస్ర నామార్చన పూజ 500 రూ లు చెల్లించి ఈ సేవలో పాల్గొనవచ్చునని అధికారులు తెలియజేసారు .

# గీతంలో తల్లి పాల వారోత్సవాలు

సాగర్‌నగర్: ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తల్లి పాలు అత్యంత ఉపయోగకరంగా నిలుస్తాయని ఈ దృష్ట్యా తల్లి పాల సంస్కృతిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.శ్యామ్‌ప్రసాద్ పిలుపునిచ్చారు. తల్లి పాల వారోత్సవాల అఘస్టు ఒకటి నుండి ప్రారంభమౌతాయని ఆయన తెలిపారు. పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వవలసి ఉండగా దేశంలో కేవలం 55 శాతం మంది పిల్లలకు మాత్రమే తల్లిపాలు దక్కుతున్నాయని వివిధ సర్వేల్లో వెల్లడైందన్నారు.బిడ్డ పుట్టిన తరువాత తల్లి నుంచి మూడు రోజుల పాటు అందే తల్లి పాలు చిక్కగా పోషక పదార్థాలతో ఉంటాయని వీటిని అందించటం తప్పనిసరి అని అన్నారు. ఉద్యోగం చేసేవారు సైతం తల్లి పాల సంస్కృతిని విడనాడకుండా కొనసాగించాలని ఆయన సూచించారు.

# ఇంకుడుగుంతల పరిశీలన




పరవాడ: పరవాడ, ఈ.బోనంగి మరియు బొద్దపువాణిపాలెం గ్రామాల్లో ఎన్.టి.పి.సి సి.ఎస్.ఆర్ నిధులతో చేపడుతున్న వాటర్ హార్వెస్టింగ్ రిచార్జిబుల్ పిట్స్ (ఇంకుడు గుంతలు) నిర్మాణ పనులను బుధవారము వైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైల శ్రీనివాసరావు, మండల పార్టీ ప్రెసిడెంట్ సిరిపురపు అప్పలనాయుడు, జిల్లా ప్రదాన కార్యదర్శి చుక్క రాము నాయుడు తథితర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలోఎన్టీపిసి సియస్ ఆర్ సినియర్ మేనజర్ అనంత్ ,మేనజర్ ప్రకాష్ ,పిఅర్వో మల్లయ్య వైసిపి నాయకులు బొద్దపు చిన్నారావు, బొండా శ్రీను, వెన్నెల సన్యాసిరావు, టీవీ అప్పారావు, బండారు రామారావు, చీపురుపల్లి సన్యాశిరావు మరియు ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏ. ఈ షణ్ముఖ, వర్క్స్ ఇన్స్పెక్టర్ రమణ తథితర్లు పాల్గొన్నారు.

# గౌతమ్‌కు గీతం పిహెచ్‌డి అవార్డు



సాగర్‌నగర్: ధ్వని, వాయు కాలుష్యం నివారిస్తూ పర్యావరణహిత డిజిల్ ఇంజన్‌ను డిజైన్ చేసినందుకు గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ పరిశోధక విద్యార్థి ఇ.గౌతమ్‌కు పి.హెచ్.డి అవార్డును ప్రకటిస్తున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ తెలిపారు. ప్రస్తుతం వినియోగంలో ఉన్న పార్టబుల్ జనరేటర్‌లు, వ్యవసాయ రంగంలో వాడే జనరేటర్‌ల కారణంగా పెద్ద ఎత్తున పర్యావరణ కాలుష్యం జరుగుతోందని డాక్టర్ ఇ.గౌతమ్ ఈ సందర్భంగా తెలిపారు. తన పరిశోధనలలో భాగంగా సంప్రదాయ జనరేటర్‌లను కంప్యూటర్ కంట్రోల్ కామన్ రైల్ డైరక్ట్ ఇంజక్షన్ (సిఆర్‌డిఐ) పరిజ్ఞానంతో కాలుష్య రహితంగా ఎలా మార్చవచ్చో గుర్తించినట్లు ఆయన వెల్లడించారు. దీనికి సంబందిన పరిశోధనా పత్రాలు ఇప్పటికే పలు అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. గీతం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ వై.వి.వి.సత్యనారాయణ మూర్తి పర్యవేక్షణలో ఈ పరిశోధన జరిపనట్లు డాక్టర్ గౌతమ్ తెలిపారు.

# కేంద్రీయ గిరిజన వర్సిటీ మెంటార్‌గా ఆచార్య ప్రసాద రెడ్డి

## ఏయూకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వం

ఆంధ్ర విశ్వకళాపరిషత్: కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మెంటార్‌గా ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను ఏయూకు పంపింది. విజయనగరంలో నెలకొల్పే కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి ఏయూ ఉపకులపతి మెంటార్‌గా వ్యవహరిస్తారని దీనిలో పేర్కొంది.

# కర్నూలు, కడపల్లో ఏపిసెట్ ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు

## మెంబర్ సెక్రటరీఆచార్య కె.శ్రీనివాస రావు



ఆంధ్ర విశ్వకళాపరిషత్: రాష్ట్ర స్థాయి అర్హత పరీక్ష ఏపిసెట్ ప్రాంతీయ కేంద్రాలను కడప, కర్నూలులో ఏర్పాటు చేస్తున్నట్లు ఏపిసెట్ 2019 మెంబర్ సెక్రటరీ ఆచార్య కె.శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, అనంతపురంలో ఆరు కేంద్రాలు పనిచేస్తున్నాయని, వీటితో పాటు అదనంగా కర్నూలు, కడపల్లో ప్రాంతీయ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏపిసెట్ నోటిఫికేషన్‌ను విడుదల చేయడం జరిగిందని, ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆగష్టు 5వ తేదీ నుంచి స్వీకరిస్తామన్నారు. సెప్టెంబరు 11వ తేదీ వరకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు.

# అడిగినందుకు అక్రమ అరెస్టులా!?

- పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారు
- విచక్షణా రహితంగా కేసులుపెట్టడం సరికాదు
- టీడీపీ డివిజన్ అధ్యక్షుడు నూకరాజు

భీమునిపట్నం: విశాఖ జిల్లాలో ఉన్న 300 మంది కాంట్రాక్టు ఎ.ఎన్. ఎం. లు శాంతియుతంగా జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ ముందు ధర్నా చేస్తుంటే ప్రభుత్వం పోలీస్‌ల సహకారంతో బలవంతంగా అతి కిరాతకంగా ఈడ్చుకుంటూ వాహనాల్లో ఎక్కించి అరెస్ట్ చేయడం పట్ల తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు తీవ్రంగా ఖండించారు ప్రజాస్వామ్య వ్యవస్థలో హక్కుల సాధన కోసం పోరాడే నైతిక హక్కు డా.బి.ఆర్.అంబెద్కర్ రచించినటువంటి భారత రాజ్యాంగంలో ఉందని అలాంటిది ఎన్నో ఏళ్లుగా కాంట్రాక్టు పద్దతిలో ఎ.ఎన్.ఎం. లుగా పనిచేస్తున్న వీరికి అధికారంలోకి వచ్చిన వెంటనే పర్మినెంట్ చేస్తానని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన వై.సి.పి. ప్రభుత్వానికి తమ యొక్క డిమాండ్ ను గుర్తు చేసి విధంగా జిల్లాలో ఉన్న వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద శాంతియుతంగా ధర్నా చేస్తుంటే పోలీసులు మహిళలు అని చూడకుండా విచక్షణను కోల్పోయి బలవంతంగా లాక్కొని వెళ్లి వాహనాల్లో పడవేసి కేసులు పెట్టడం సరికాదని గంటా నూకరాజు చెప్పడమైనది. రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా అని గంటా నూకరాజు ప్రశ్నించడమైనది.

ఎన్నో ఏళ్లుగా కాంట్రాక్టు పద్దతిలో ఎ.ఎన్.ఎం.లుగా పనిచేస్తున్న వీరిని కాదని కొత్తగా ఎ.ఎన్. ఎం.ల పోస్టులకు గ్రామ సచివాలయంలో పనిచేయుటకు ఎలా నోటిఫికేషన్ ఇస్తారని గంటా నూకరాజు ప్రశ్నించడమైనది. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాద యాత్ర చేసే సమయంలో రాష్ట్రంలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని, రాజన్న రాజ్యం తెస్తానని మాట ఇచ్చారని, మహిళలు అని చూడకుండా దారుణంగా కేసులు పెట్టడమేనా రాజన్న రాజ్యమా అని గంటా నూకరాజు ప్రశ్నించడమైనది ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చాలని, తక్షణం శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఎ. ఎన్. ఎం. లను వెంటనే విడుదల చేయాలని గంటా నూకరాజు డిమాండ్ చేశారు.

# షిప్‌యార్డులో 13సం॥ల వేతన ఒప్పందాన్ని రద్దు చేయాలి




విశాఖపట్నం: దేశంలో ప్రముఖ నౌకానిర్మాణ సంస్థ అయిన హిందూస్థాన్ షిప్‌యార్డులో కార్మికులకు తీవ్ర నష్టదాయకమైన వేతన ఒప్పందం జరిగిందని సిఐటియు రాష్ట్ర అద్యక్షుడు నరసింగరావు పేర్కొన్నారు. షిప్‌యార్డు కార్మికులు, అఖిలపక్ష కార్మికసంఘాలు వ్యతిరేకించినా షిప్‌యార్డు యాజమాన్యం, గుర్తింపు యూనియన్ (ఐఎన్‌టియుసి)లు 13 సం॥లు వేతన ఒప్పందానికి సిద్ధపడ్డారు. ఈ ఒప్పందం వలన షిప్‌యార్డు కార్మికులకు నష్టంతోపాటు ఇతర ప్రభుత్వరంగ సంస్థల కార్మికులపై ఒప్పందం ప్రభావం పడుతుంది. కనుక ఈ ద్రోహపూరితమైన ఒప్పందాన్ని రద్దు చేసి 2014 జనవరి నుండి 5సం॥లు కాలపరిమితితో షిప్‌యార్డు కార్మికులకు ఆమోదయోగ్యమైన ఒప్పందాన్ని చేయాలని డిమాండ్‌చేస్తూ 2వ తేదీన సింధియా జంక్షన్‌లో ధర్నా జరగనుంది. షిప్‌యార్డు కార్మికులు, అఖిలపక్ష కార్మికసంఘాలతో పాటు విశాఖపట్నం ప్రభుత్వరంగ సంస్థల కార్మికులు కూడా ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా సిఐటియు విజ్ఞప్తి చేస్తున్నది.

షిప్‌యార్డులో 13సం॥లు ఒప్పందం బలవంతంగా రుద్ది కార్మికుల నోట్లో మట్టి కొట్టడానికి సిద్ధపడ్డారు. ఎల్ & ఎం సిరీస్ కార్మికులకు అన్యాయం చేస్తున్నారు. ఈ ఒప్పందాన్ని రద్దుచేసి 2014 జనవరి నుండి 5సం॥ల కాలపరిమితితో కార్మికులందరికీ ఆమోదయోగ్యమైన ఒప్పందం చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నదని సిఐటియు రాష్ట్ర అద్యక్షుడు నరసింగరావు డిమాండ్ చేశారు

# అకడమిక్ డీన్‌కు అభినందనలు

## అభినందించిన అంబేద్కర్ వర్సిటీ వీసీ ఆచార్య కె.రాంజీ



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయం అకడమిక్ డీన్‌గా బాధ్యతలు చేపట్టిన ఆచార్య కె.వెంకట రావును శ్రీకాకుళం అంబేద్కర్ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య కె.రాంజీ బుధవారం ఉదయం అభినందించారు. డీన్ కార్యాలయంలో కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. పరిశోధన ఫలితాలు వేగవంతంగా అందించాలని సూచించారు. సాంకేతికతను లాభదాయకంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అకడమిక్ డీన్‌గా బాధ్యతలను స్వీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# బండరాయి తగిలి అప్పన్న భక్తురాలు మృతి



సింహాచలం :సింహగిరి క్షేత్రంలో ఎన్నడూ లేని విధంగా ప్రణాళికలు లేని అభివృద్ధి పనులు, అవగాహన లేని అధికారుల తీరు వలన దైవ దర్శనానికి వచ్చిన భక్తురాలి నిండు ప్రాణం మెట్లమార్గంలో గాలిలో కలిసిపోయింది .బుధవారం అప్పన్న స్వామి మెట్ల మార్గంలో అప్పన్నను దర్శించుకోవడానికి వెళుతున్న ఇద్దరు భక్తులకు ఆంజనేయ స్వామి గుడివద్ద విస్తరణ పనులు జరుగుతున్న ప్రాంతంలో ప్రమాదవశాత్తు బండరాళ్లు దొర్లుకుంటూ వచ్చి తలపై బలంగా తగలడంతో, ఆ ప్రదేశంలో ఎటువంటి భద్రత చర్యలు చేపట్టకపోవడంతో ఆ మార్గం గుండా వెళ్తున్న భవాని (28)అనే సబ్బవరం ప్రాంతానికి చెందిన మహిళ మృతిచెందగా కె.కోటపాడు చెందిన ధనాజీ 26 సంవత్సరాల మహిళ తీవ్రగాయాలపాలయ్యింది. అలాగే ఓ వైపు ప్రతిరోజు ఘాట్ రోడ్డు విస్తరణ పనులలో భాగంగా అతి భయంకరమైన పేలుళ్ల వినిపిస్తున్నాయి. దీనివల్ల గర్భ గుడి దెబ్బతిందని, అలాగే ఎన్నో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. ఇంతలోనే ఈ ప్రమాదం జరిగింది. జరిగిన ఈ సంఘటనపై విశాఖవాసులుతో పాటు .భక్తులు .మేధావులు సైతం విచారం వ్యక్తం చేస్తున్నారు. భక్తుల విమర్శకులకు ఊతం ఇచ్చేలా అధికారుల నిర్లక్షయం బట్టబయలు అయ్యింది. ఒక వైపు మెట్లమార్గం విస్తరణ . మరోవైపు కొండనుపేల్చడం వంటి పనులు వేగంగా చేయాలనుకోవడం . అందుకు తగ్గట్టుగా కనీసం భద్రతా చర్యలు చేపట్టట్లేదు అనడానికి మెట్లమార్గంలో జరిగిన సంఘటనే నిదర్శనం . భాద్యులపై చర్యలు చేపట్టాలని ఇకపై ఇటువంటి ప్రమాదాలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు. ఈ ఘటనపై గోపాలపట్నం సిఐ రమణయ్య ను సంప్రదించగా దేవస్థానం అధికారులు ఇచ్చిన సమాచారం తో కేసు నమోదు చేశామని, భాదితులు. తరపున ఎటువంటి పిర్యాదు అందలేదని తెలిపారు.


జన్మదిన శుభాకాంక్షలు



సాహిత్యసేవ, కళారంగాలకు
విశిష్టసేవలనందిస్తూ...
విశాఖ జిల్లాలో
బాదంగీర్ సాయిగా అందరి
అభిమానాలను చూరగొన్న
శ్రీ ఎ.వి.వి.ఎస్.మూర్తి
(బాదంగీర్‌సాయి) గార్కి
మా హృదయ పూర్వక
జన్మదిన శుభాకాంక్షలతో...
మీరు నిండు నూరేళ్ళు
ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని
భగవంతుని మనసారా కోరుకుంటూ...
శ్రీ ఎ.వి.వి.ఎస్.మూర్తి
(బాదంగీర్‌సాయి)
కె. నాగేశ్వరరావు
సెల్ : 73967 34377

విజయభాను

సంపాదకీయం

## రసాయనాలతో కాలుష్యం

మనిషి ఆరోగ్యం కోసం, మనుగడ కోసం ఆహారం తీసుకుంటాడు. ఆ తీసుకునే ఆహారమే విషతుల్యమైతే.. ఆరోగ్యమే కాదు, మనుగడకే ముప్పు ఏర్పడుతున్నది. పుష్టిగా ఎదుగటం కోసం, ఆరోగ్యకరమైన జీవనం కోసం తీసుకుంట్నున ఆహార పదార్థాలే విషతుల్యమైతే ఆరోగ్యం అటకెక్కి, చావుకు దగ్గరవుతారు. సరిగ్గా ఇప్పుడు దేశంలో ఇదే జరుగుతున్నదని మిలీనియం సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ ఫౌండేషన్ (ఎస్డీజీఎస్), థాట్ ఆర్బిటేజ్ అనే అధ్యయన సంస్థలు చెబుతున్నాయి. భారత్‌లో ఆహారం, నీటి కాలుష్యంతో పడే ఆర్థిక భారం పేరుతో విడుదల చేసిన నివేదికలో మనం రోజూ తీసుకునే ఆహారం, తాగే నీరుతోనే ఎక్కువ రోగాలు వస్తున్నాయని తమ అధ్యయనంలో తేల్చిచెప్పాయి. గ్రామీణ ప్రాంతాలు మొదలు, నగరాల దాకా ప్రజల ఆహార అలవాట్లలో వచ్చిన మార్పుల కారణంగానే రోగాలు వస్తున్నాయని తెలుపటం గమనార్హం. మరోవైపు తాగునీరు హానికరమైన పదార్థాలతో కలుషితమైపోవటం కారణంగా మరింత ఎక్కువగా వ్యాధులు వస్తున్నాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ కారణంగా ప్రజలు ఆరోగ్యం కోసం పెడుతున్న ఖర్చు నానాటికీ పెరిగిపోతున్నది. ఎస్డీజీఎస్ అధ్యయనం ప్రకారం కలుషిత ఆహారంతో వచ్చిన జబ్బులు నయం చేసుకోవటానికి 2016-17 సంవత్సరంలో సుమారు 33 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తేలింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2022 నాటికి 9.50 లక్షల కోట్ల రూపాయలు దవాఖానలకే పెట్టాల్సి వస్తుందని హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామ గ్రామానికి రక్షిత మంచినీరు అందించే కార్యక్రమం ప్రజారోగ్యానికి ఎంతో ఊతమిచ్చేదే. ప్రజలందరికీ రక్షిత మంచినీరు అందించటంతో పాటు ఆహారకల్తీని అరికట్టాల్సిన ఆవశ్యకత ఎంతో ఉన్నది. వంటలకు ఉపయోగించే నూనెలతో పాటు, పసుపు, అల్లం. పప్పు, కారం, ఉప్పు లాంటి అత్యవసర పదార్థాల కల్తీని నిరోధించాలి. ప్రభుత్వ వ్యవస్థలు సమన్వయంతో కదిలి ఆహార కల్తీని అరికట్టాలి. మొత్తంగా చూస్తే మనిషి సాధిస్తున్న ఆధునికాభివృద్ధి మూలంగా మరింతగా సమస్యల విష వలయంలో చిక్కుకుపోతున్నాడు. ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో ఆధునికాభివృద్ధి, జీవన విధానమే అంతులేని సమస్యలను తెచ్చిపెడుతున్నది. ఆహార పంటల దిగుబడి కోసం, కూరగాయలు,ఆకుకూరల పంటలను చీడపీడల నుంచి సంరక్షించుకునేందుకు రైతులు విచక్షణారహితంగా రసాయనాలను వినియోగిస్తున్నారు. ఈ క్రిమిసంహారక మందులు, రసాయన ఎరువులతో ఉత్పత్తి అవుతున్న ఆహార పదార్థాలన్నీ కలుషి తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా ప్రధాన నగరా ల్లో వినియోగిస్తున్న కూరగాయలను పరిశీలించినప్పుడు అంతర్గతంగా కూరగాయాల్లో, వాటిపైన కూడా ప్రమాదకర స్థాయిలో హానికరమైన రసాయనాల అవశేషాలున్నట్లు జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ (ఎన్ఐపీహెచ్ఎం) తెలిపింది. మార్కెట్లో దొరుకుతున్న 15 రకాల కూరగాయలపై హానికరమైన రసాయనాలున్నట్లు గుర్తించారు. ఇలాంటి విషతుల్యమైన ఆహార పదార్థాలను తీసుకోవటం వల్ల మనిషి ఆరోగ్యం పుంజుకునే బదులు మరింతగా కృషించిపోతున్నది. అనేకరకాల చర్మవ్యాధులు, శ్వాస సంబంధ వ్యాధులతోపాటు ప్రాణాంతకమైన క్యాన్సర్ లాంటి రోగాలు పెరిగిపోతున్నాయి. ఈ పరిస్థితి గ్రామాలతో పోలిస్తే నగరాల్లోనే తీవ్రంగా ఉంటున్నది. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాలకు సమీప ప్రాంతాల్లో కాలుష్య జలాలను పంటల సాగుకు వినియోగించటం కూడా ప్రధాన సమస్యగా మారుతున్నది. మరోవైపు ఆహారాన్ని ఉత్పత్తి చేసే సంస్థలు కనీస నిబంధనలు, పరిశుభ్రతను పాటించకపోవటం ప్రధాన సమస్యగా ఉంటున్నది. విశాలభారత దేశంలో గుర్తింపు పొందిన ఆహార ఉత్పత్తి సంస్థలు 39 వేల పైచిలుకు మాత్రమే ఉన్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అనధికారికంగా ఏ ప్రమాణాలు పాటించని ఆహారోత్పత్తి సంస్థలు 23 లక్షలకు పైచిలుకు ఉన్నాయి. మరోవైపు అక్రమ లాభార్జనకు కల్తీ ఆహార పదార్థాలను తయారుచేయటం పెద్దఎత్తున సాగుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లోంచే ఇవ్వాళ ప్రతి ముగ్గురిలో ఒకరు వ్యాధిగ్రస్తుడై ఉంటున్నాడు. దేశంలో ఇప్పటికీ రక్షిత మంచినీరుకు నోచుకోని ప్రజలు కోట్లాదిగా ఉన్నారు. దీనికితోడు భూగర్భ జలాల్లో ఫ్లోరిన్, ఆర్సెనిక్ లాంటివి మోతాదుకు మించి ఉండటం మూలంగా కూడా ప్రజలు రోగాలబారిన పడుతున్న స్థితి ఉన్నది.

## కోహ్లీ చెప్పినా.. కోచ్ ఎంపిక తటస్థమే : గైక్వాడ్



కోల్‌కతా: టీమిండియా ప్రధాన కోచ్ ఎంపిక విషయంలో ఇతరుల అభిప్రాయాలకు ప్రాధాన్యతనిచ్చే ఆస్కారం లేదని.. కపిల్‌దేవ్ నేతృత్వంలోని క్రికెట్ సలహా కమిటీ తటస్థంగా వ్యవహరిస్తుందని ఆ కమిటీ సభ్యులు అన్షుమన్ గైక్వాడ్ పేర్కొన్నారు. విండీస్ పర్యటనకు వెళ్లే ముందు మీడియా సమావేశంలో కెప్టెన్ కోహ్లీ రవి భాయ్‌తో మా అందరికీ మంచి బంధం ఉంది. అతడినే మళ్లీ కోచ్‌గా కొనసాగిస్తే చాలా సంతోషిస్తాంఅని పేర్కొన్న సంగతి తెలిసిందే. దీంతో కోచ్ ఎంపిక విషయంలో కోహ్లీ అభిప్రాయాన్ని పలువురు ఖండించారు. అయితే తాజాగా వాటిపై స్పందించిన అన్షుమన్..కోచ్ ఎంపిక పూర్తిగా తటస్థంగా సాగుతుంది. ఇందులో ఎవరి అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. కమిటీ బీసీసీఐ నిబంధనలకు కట్టుబడి ఉంది. వాటి అనుగుణంగానే నడుచుకుంటాం. నేను కోచ్‌గా పనిచేసినప్పుడు కూడా ఇలాగే జరిగింది. మీడియా సమావేశంలో కోహ్లీ కేవలం తన అభిప్రాయం వ్యక్తం చేశాడంతే. ఇంతకుముందు మహిళల జట్టుకు కోచ్ ఎంపిక విషయంలో ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. అప్పుడూ మేము ఎవరి అభిప్రాయాలకు ప్రాధాన్యతనివ్వలేదు. అని స్పష్టం చేశారు.

ఈ ప్రపంచకప్‌లో టీమిండియా మంచి ప్రదర్శనే చేసింది. దానిని బట్టే కోచ్‌గా శాస్త్రి జట్టు కోసం చాలా చేశాడని నా అభిప్రాయంగా అప్పుడు తెలిపాను. ప్రస్తుతం కమిటీ సభ్యుడిగా కోచ్ ఎంపిక విషయంలో ఇకపై ఎలాంటి అభిప్రాయాలు వ్యక్తం చేయబోనని గైక్వాడ్ వివరించారు.

## ప్రతి కార్యకర్తకూ రూ.2లక్షల బీమా: కేటీఆర్



హైదరాబాద్: నెల రోజుల్లోనే 50 లక్షల మంది తెరాస సభ్యత్వం అందజేసి రికార్డు సృష్టించామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. సభ్యత్వం తీసుకున్న వారికి రూ.2 లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నట్లు చెప్పారు. దీనికి సంబంధించిన రూ.11.21లక్షల ప్రీమియం చెక్కును యునైటెడ్ ఇండియా బీమా సంస్థకు అందజేశారు. భవిష్యత్‌లో ఎంతమంది సభ్యత్వం తీసుకున్నా వారికీ బీమా చెల్లిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. కార్యకర్తల శ్రేయస్సే తమ ధ్యేయమన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కేటీఆర్‌తో పాటు మంత్రులు మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

**ఆ విజయోత్సాహంతో ముందుకెళ్తాం**

స్థానికల సంస్థల ఎన్నికల్లో సాధించిన విజయోత్సాహం తో పురపాలక ఎన్నికల్లో ముందుకెళతామని కేటీఆర్ అన్నారు. రానున్న పురపాలక ఎన్నికల్లో గులాబీ జెండా రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

ప్రతిపక్షాలకు సమస్యలు దొరక్క ఏదో ఒక విమర్శలు చేస్తుంటారని.. వాటిని తాము పట్టించుకోమన్నారు. తమ అధినేత కేసీఆర్ ఆదేశం ప్రకారం పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రస్తుతం దృష్టిపెట్టామని కేటీఆర్ తెలిపారు.

## కూలిన బ్యాంకు పైకప్పు శిథిలాల కింద 20మంది

సోలాపూర్: మహారాష్ట్రలోని సోలాపూర్‌లో విషాదం చోటు చేసుకుంది. ఓ భవనంలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఉన్న అంతస్తు పైకప్పు బుధవారం కుప్పకూలడంతో పదుల సంఖ్యలో వ్యక్తులు శిథిలాల కింద చిక్కుకుపోయారు. 20 మంది వరకూ శిథిలాల ఉండొచ్చని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మరో 10 మంది వరకూ రక్షించినట్లు వెల్లడించారు. సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

ఇటీవలి కాలంలో మహారాష్ట్రలో భవనం కూలిన ఘటనలు చోటు చేసుకున్నాయి. గత జులై 17న ముంబయిలో ఓ పాత నాలుగంతస్తుల భవంతి కూలిన ఘటనలో 13 మంది చనిపోయిన సంగతి తెలిసిందే.

## నూతన బడ్జెట్ వాల్యూ కింగ్ రియల్ మి 3ఐ ఆవిష్కరణ

విశాఖపట్నంః నూతన బడ్జెట్ వాల్యూ కింగ్ రియల్ మి 3ఐ లను ఆవిష్కరించిన రియల్ మి ఐ స్నాప్ డ్రాగన్ 710, 20 డబ్ల్యూ విఒఒసి 3.0 ఫ్లాష్ ఛార్జ్ లతో శక్తివంతమై అధునాతన డిస్ ప్లే ఫింగర్ ప్రింట్ టెక్నాలజీ మరియు 48 ఎంపీ సోనీ ఐఎంఎక్స్ 586 ప్రైమరీ కెమెరాలతో మార్కెట్ లో అత్యంత అందుబాటు పాప్ అప్ ఫుల్ స్క్రీన్ స్మార్ట్ ఫోన్ గా రియల్ మి ఎక్స్ ఐ 4 జిబి ర్యామ్ / 128 జిబి రామ్ మరియు 8 జిబి ర్యామ్/ 128 జిబి రామ్ తో రూ. 16,999 మరియు రూ.19,999లకు లభిస్తుంది రియల్ మిఎక్స్ ఐ మీడియా టెక్ హెలియో పి60 మరియు భారీ 4230 ఎంఏహెచ్ బ్యాటరీ తో శక్తివంతమైన రియల్ మి3ఐ రెండు వేరియంట్లలో లభిస్తుంది: 3 జిబి ర్యామ్ + 32 జిబి రామ్ వెల రూ. 7,999 మరియు 4జిబి ర్యామ్ 64 జిబి రామ్ వెల రూ.9,999. భారతదేశంలో నెం.1 క్వాలిటీ మరియు ఎమర్జింగ్ బ్రాండ్ అయిన రియల్ మి తాజాగా రియల్ మిఎక్స్ మరియు రియల్ మి 3ఐ అనే రెండు మోడల్స్ ను మార్కెట్ లోకి ప్రవేశపెట్టింది. డిజైన్, పనితీరు మరియు నాణ్యత పరంగా ఇవి అంచనాలను మించి ఉంటాయి. రియల్ మి ఎక్స్ అనేది అత్యంత అందుబాటులో, అసలైన ఫుల్ వ్యూ అనుభూతిని తాజా డిస్ ప్లే ఫింగర్ ప్రింట్ సాంకేతికతతో అందించేలా డిజైన్ చేయబడింది. ఇది స్నాప్ డ్రాగన్ 710 ప్రాసెసర్ మరియు 3,765 ఎంఏహెచ్ బ్యాటరీ, 20 డబ్ల్యూ విఒఒసి 3.0 ఫ్లాష్ ఛార్జ్ లతో శక్తివంతమైంది. ప్రీమియం ఫీచర్లలో డ్యూయల్ రియర్ కెమెరా సెటప్, సోనీ ఐఎంఎక్స్586 48ఎంపీ మరియు 5ఎంపీ సెన్సర్స్ ఉన్నాయి. ఫ్రంట్ కెమెరా సోనీ ఐఎంఎక్స్ 471 16ఎంపీ సెన్సర్ తో ఉంటుంది. రియల్ మి ఎక్స్ రెండు రకాల్లో లభ్యమవుతుంది. 4 జిబి ర్యామ్ + 128 జిబి రామ్ వెల రూ. 16,999 మరియు 8 జిబి ర్యామ్ + 128 జిబి రామ్ వెల రూ. 19,999. రెండు రంగుల్లో లభ్యమవుతుంది: పోలార్ వైట్ మరియు స్పేస్ బ్లూ. రియల్ మి ఎక్స్ రెండు లిమిటెడ్ ఎడిషన్లలో లభ్యమవుతుంది: - రియల్ మి ఎక్స్ స్పైడర్ మ్యాన్ ఎడిషన్ (స్పెషల్ గిఫ్ట్ బాక్స్ మరియు కస్టమైజ్డ్ యుఐ తో) వెల రూ.20,999 - రియల్ మి మాస్టర్ ఎడిషన్ ప్రముఖ జపనీస్ ఇండస్ట్రియల్ ఎక్స్ పర్ట్ శ్రీ నావొటొ ఫుకాసావా చే డిజైన్ చేయబడింది. ఈ రెండు కూడా ఆనియన్ మరియు గార్లిక్ నుంచి పొందిన స్ఫూర్తితో రూపుదిద్దు కున్నాయి. ఈ రెండు కూడా సాధారణ దినుసులే అయినప్పటికీ ఏ వంటకైనా అవి తిరుగులేని ఫ్లేవర్ ను జోడిస్తాయి. ప్రస్తుత డిజైన్ సూత్రాలకు వీటి రూపకల్పన ఓ పెద్ద ముందడుగు లాంటిది.

సమయం కవి

## మనసు మాట వినదు

మనసుపై ఆధిపత్యం సాధించినవాడే విజయుడు
మానసిక చిత్తవ ృత్తులను నిరోధించటమే మహారాజయోగం
మనిషి నడవడిక మనసుపై ఆధారం
మనసే మనిషికి మకుటంలేని మహారాజు
స్పందించటం మనసు లక్షణం
నిలకడలేనితనం దీని దుర్గుణం
విసుగు, విరామం లేకుండా అవిశ్రాంతంగా
ఊసరవెల్లిలా దేహాన్ని, రూపాన్ని,
బుద్ధిని బట్టి లక్షణాలను మార్చుకుంటుంది
మనసు అనురక్తికి అంతు లేదు
మనిషిని కీలుబొమ్మను చేసి ఆడిస్తుంది
మనసుకు అభ్యాసాన్ని అలవరిస్తే,
దివ్యత్వాన్ని అందిస్తుంది
మనసుతోనే పరమాత్మను చూడగలం

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : ఆషాఢ; తిథి : బ॥అమావాస్య; ఉ.9.07; పుష్యమి ప.1.40; రా.వ.1.40ల 3.10.

గురువారం 01-08-2019

**మేషం** : కుటుంబ సమస్యలు, ఆర్థిక వ్యవహారాల పట్ల శ్రద్ధ వహిస్తారు. బ్యాంకు వ్యవహారాల్లో ధనం పట్ల, అపరిచితులతో మెళకువ అవసరం. కోల్పోయిన అవకాశం, వస్తువులు చేజిక్కించుకుంటారు. **వృషభం** : ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి మంచి గుర్తింపు లభిస్తుంది. ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. రాజకీయనాయకులకు ప్రయా ణాల్లో మెళకువ అవసరం. బ్యాంకు పనులు మందకొడిగా సాగుతాయి. ఆపద సమయంలో సన్నిహితులు అండగా నిలుస్తారు. ఆహార వ్యవహారాల్లో మెళ కువ అవసరం. సోదరీ, సోదరుల మధ్య అనురాగ వాత్సల్యాలు పొంద గలవు. **మిథునం:** వైద్యులకు శస్త్ర చికిత్స చేయునప్పుడు ఏకాగ్రత అవ సరం. ఆలయ సందర్శనాలలో ఇబ్బం దులను ఎదుర్కొంటారు. నిరుద్యోగులకు ప్రముఖుల సహకారంతో సదవకాశాలు లభిస్తాయి. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. విద్యార్థులు ప్రేమ వ్యవహా రాలకు దూరంగా ఉండ టం మంచిది. **కర్కాటకం** : ఖర్చులు పెరిగినా ఆర్థిక సంతృప్తి, ప్రయోజనం పొందుతారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూ సమాచారం అందుతుంది. స్త్రీలకు ప్రతి విషయంలో ఓర్పు , నేర్పు అవసరమని గమనించండి. రాజకీయ రంగాల్లో వారు ప్రత్య ర్థుల వల్ల సమస్యలు ఎదుర్కొంటారు. **సింహం** : ఉద్యోగస్తులకు విధి నిర్వహణలో మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. వస్త్ర, బంగారం, ఫ్యాన్సీ, మందులు, స్వీట్ షాపు వ్యాపారులకు పురోభివృద్ధి. విద్యార్థులకు అనుకోని చికాకులు ఎదురవుతాయి. రాజకీయాల్లో వారికి కార్యకర్తల వల్ల ఇబ్బందులు తప్పవు. ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి పెరుగుతుంది. **కన్య** : మిత్రుల సహాయ సహకారాలు అందించడం వలన కొన్ని సమస్యలకు పరిష్కారమార్గం కానరాగలదు. ఇతరుల కారణంగా మీ పనులు, కార్యక్రమాలు వాయిదా పడటంతో నిరుత్సాహం తప్పదు. మీ మాటకు కుటుంబంలో విలువ పెరుగుతుంది. దంపతుల మధ్య మనస్పర్థలు చోటుచేసు కుంటాయి. **తుల** : వ్యాపారాల్లో నిలదొక్కుకోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది. పత్రికా, ప్రైవేట్ రంగాల వారికి ఆర్థిక ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. బంధువుల రాకతో మానసిక ఆందోళన తప్పదు. స్త్రీలకు పనివారలతో ఒత్తిడి, చికాకులు ఎదు ర్కొంటారు. **వృశ్చికం** : అపరిష్కృతమై మీ సమ స్యలు పరిష్కార దిశగా పయ నిస్తాయి. రాబడికి మించి ఖర్చులు అధికమవుతాయి. ప్రము ఖుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. సాంఘిక కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. శ్రీవారు, శ్రీమతి గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగించే పరిణామాలు ఎదుర్కొంటారు. **ధనుస్సు** :ఆర్థిక విషయాల్లో ఒకడుగు ముందుకు వేస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి. ఉద్యోగస్తులు పై అధికారులకు వివరణ ఇచ్చు కోవలసిన పరిస్థితులు నెలకొంటాయి. పెద్దల సలహాలను పాటించి మీ గౌరవాన్ని నిలబెట్టుకుంటారు. వ్యాపారాభివృద్ధికి చేయు కృషి సత్ఫలితాలను ఇస్తుంది. ధనం చేతిలో నిలబడటం కష్టం కావచ్చు. **మకరం** :ఉపాధ్యా యులకు ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి. వాతా వరణంలోని మార్పులు వల్ల మీ పనులు వాయిదా పడతాయి. పని పట్ల మరింత శ్రద్ధ, ఏకా గ్రత అవసరం. స్త్రీలకు అలం కారాలు, విలాసవస్తువుల పట్ల మక్కువ పెరుగుతుంది. మీ కళత్ర మొండి వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికి బాగా శ్రమిస్తారు. **కుంభం** : కొత్త అనుభవం ఎదురై నందుకు ఆనందించండి, వాహనం అమర్చుకోవాలనే మీ కోరిక నెరవేరు తుంది. విద్యార్థులకు మిత్ర బృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమ దాయకం. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది. **మీనం** : వ్యాపా రాలు మరింతగా పుంజు కుంటాయి. గృహానికి కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్ల విషయంలో పునారాలోచన మంచిది.

## రిటైర్‌మెంట్ జీవితం, ఆనందంగా, ఆహ్లాదంగా, ఆరోగ్యంగా గడపాలి

- అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్సు) సోమన్నారాయణ



విశాఖపట్నం : రిటైర్‌మెంట్ జీవితం, ఆనందంగా, ఆహ్లాదంగా ఆరోగ్యంగా గడపాలని జివియంసి అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్సు) సోమన్నారాయణ పేర్కోన్నారు. జివియంసి కాన్ఫరెన్స్ హాలులో బుధవారం రిటైరైన 10 మంది ఉద్యోగులకు సన్మానించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు విధులను సంతృప్తికరంగా నిర్వహించి రిటైర్ కావడం పట్ల అభినందన తెలిపారు. జివియంసిలో పనిచేసి ఆనందంగా రిటైర్ అవడం కూడా ఒక అదృష్టంగా పేర్కోన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి యూనియన్ నాయకులు శాలివాహన అధ్యక్షత వహించారు. పద్మనాభరాజు, రిటైర్డ్ డి.ఇ రమేష్ వారి అనుభవాలు తెలియజేశారు.

కార్యక్రమంలో ఇ.ఇ గణేష్‌కుమార్, డి.ఇ మణికుమార్, ఆఫీస్ ఇన్‌ఛార్జి సత్యనారాయణ, మేనేజర్ ముత్యాలరావు, సూపరింటెండెంట్ నరశింగరావు, జివియంసి సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

పదవివిరమణ గావించిన ఎగ్జిక్యూటివ్‌ఇంజనీర్, బి.సుభాష్, డి.ఇ ఎన్.రమేష్, పంప్ హౌస్ క్లీనర్ ఎమ్.రాములు, ఫిట్టర్ బెడ్ క్లీనర్ కె.అప్పారావు, పంప్ హౌస్ క్లీనర్ పి.ఎస్ దేముడు, ఎస్ నరశింగరావు, పి.హెచ్ వర్కర్లు సి.హెచ్ బహాదుర్, ఎ.నారాయణమ్మ, జి.లక్ష్మి, పి.అప్పల నరసమ్మ లను అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్సు) సోమన్నారాయణ సత్కరించారు.

## ఉచితంగా 400 రాత పుస్తకాలు పంపిణీ చేసిన కె కె రాజు



విశాఖపట్నం : 14వ వార్డు నక్కవానిపాలెం జి.వి.యం.సి.స్కూల్‌లో బుధవారం సాడి పద్మారెడ్డి అద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు 400 విద్యార్థులకు ఉచితంగా వ్రాత పుస్తకాలు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి స్కూలుకు క్రమం తప్పకుండా వచ్చి విద్యను అభ్యసించి ఉన్నత ఉద్యోగులుగా చూడాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అందుకే అమ్మఒడి పథకం ద్వారా ప్రతీ కుటంబానికి సంవత్సరానికి 15000 అంద జేయనున్నారని నేను కూడ ఇదే బాటలో నాకు తోచిన విధముగా ఈ వ్రాత పుస్తకాలు ఉచితంగా అందజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు అధ్యక్షురాలు జి.వి.రమణి, జి.వి.రమణా రెడ్డి, ఉమామహేశ్వర రెడ్డి, బి.రవికుమార్ రెడ్డి, బాబ్జి రెడ్డి, బి.జె.యం. రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సీతా కుమారి, భాచి, ముత్యం సూర్యారావు, కె.పి.రత్నాకర్, కె.చిన్నా, కె.రమణమ్మ, పి.పద్మ, 14వ వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాపు రిజర్వేషన్లపై ప్రభుత్వ వైఖరి సరికాదు

*భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ*



గుంటూరు: కాపు రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ తప్పుబట్టారు. తెదేపా ప్రభుత్వం కల్పించిన 5 శాతం రిజర్వేషన్లు చెల్లవని చెప్పడం సరైన విధానం కాదన్నారు. ఈ అంశంపై సీఎం జగన్‌కి లేఖ రాస్తున్నట్లు చెప్పారు. గుంటూరులో కన్నా మీడియాతో మాట్లాడారు. ఆర్థికంగా వెనుకబడిన పేదలకు కేంద్రం కల్పించిన 10శాతం రిజర్వేషన్లలో ఈ వెసులుబాటు ఉందని చెప్పారు. సామాజిక స్థాయి ఆధారంగా కమిషన్ వేసి వర్గీకరణ చేసుకోవచ్చనే మినహాయింపు కేంద్ర చట్టంలో ఉందన్నారు. మన రాష్ట్రంలో కాపు రిజర్వేషన్లకు సంబంధించి ఇప్పటికే అధికారికంగా మంజునాథ కమిషన్ వేసిన విషయాన్ని కన్నా లక్ష్మీనారాయణ గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ట్రిపుల్ తలాక్ బిల్లు చరిత్రాత్మకమని.. ముస్లిం మహిళల రక్షణ, ఆత్మవిశ్వాసాన్ని ఇది పెంచిందని ఆయన అభిప్రాయపడ్డారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days విజయభాను క్లాసిఫైడ్స్ సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# ఇగ్నో అడ్మిషన్ల గడువు పెంపు

**- చివరి తేదీ ఆగస్టు 14, 2019**
**- ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానం ద్వారా అడ్మిషన్లు**
**- ఎస్‌సి/ఎస్‌టిలకు అడ్మిషన్? ఫీజు మినహాయింపు**

విశాఖపట్నం : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) జూలై 2019కి అందించే అన్ని సర్టిఫికేట్ డిప్లొమా, డిగ్రీ, పి.జి. కోర్సులలో ప్రవేశాలకి దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీని పొడిగించారు. ఇప్పుడు సర్టిఫికేట్, డిప్లొమా, పి.జి. డిప్లొమా, డిగ్రీ మరియు పి.జి. కోర్సులలో ప్రవేశాలకు చివరి తేదీ ఆగస్టు 14, 2019. ఇగ్నో అందించే వివిధ సర్టిఫికేట్, డిప్లొమా కోర్సులలో చేరడానికి ఆసక్తిగల విద్యార్థులు ఈ గడువు పెంపును వినియోగించుకోవాల్సిందిగా విశ్వవిద్యాలయం కోరుతోంది.

# జాతీయ రహదారిలోని రెస్టారెంట్‌లో జోరుగా పేకాట?

యానాం : 216 జాతీయ రహదారిలోని ఒక ప్రముఖ రెస్టారెంట్‌లో గుట్టుచప్పుడు కాకుండా జోరుగా పేకాట సాగుతుందని బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. యానాం కనకాలపేట వార్డును ఆనుకొని వున్న ప్రధాన జాతీయ రహదారిలో గత 20రోజులుగా కొందరు దళారులు సహకారంతో ఏపీకి చెందిన పేకాటరాయుళ్ళు అధికారులకు, రాజకీయ పలుకుబడి కలిగిన ప్రభుత్వ ఉద్యోగి సహకారంతో లక్షలలో ముడుపులు చెల్లించి ఈ వ్యవహారం నడుపుతున్నట్లు బహిరంగంగా చర్చించికుంటున్నారు. పేకాటపై ఏపీలో ఉక్కుపాదం మోపడంతో పక్కన వున్న యానాం పై కన్ను వేసి పేకాటరాయుళ్ళు స్థానికంగా వున్న రెస్టారెంట్ యాజమాన్యంతో సంప్రదించి లాభసాటిగా వున్న ఈ పేకాట ద్వారా వ్యాపారం సాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అసాంఘీక కార్యక్రమాలు జరిగితే పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఫిర్యాదు చేసి పలువురు మౌనంగా వుండటం ఆశ్చర్యాన్ని గురిచేస్తుం దన్నారు. ప్రతిరోజు పలు వాహనాలు ఆ రెస్టారెంట్ వద్ద నిలుపుదల చేసి పేకాట ప్రియులు సాయంత్రం అయ్యేసరికి వస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై పోలీసులు దృష్టికి తీసుకెళ్ళగా జరుగుతున్నట్లు మాకు తెలియదన్నారు. గతంలో గోపాల్‌నగర్‌లో పేకాటపై దాడులు చేసి కేసులు నమోదు చేసిన రెవెన్యూ, ఎక్సైజ్ శాఖాధి. కారులు చాకచక్యంగా పట్టుకున్నారు. స్థానిక ద్రాక్షారామం రోడ్డు లోని ఒక రెస్టారెంట్‌లో తరచూ పేకాట జరుగుతున్నట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. దీనిపై పోలీసు నిఘా ఏర్పాటు చేసి సంబం ధితులపై సమగ్ర దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. పేకాట యానంలో జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## దేవరపల్లి కుటుంబానికి బీజేపీ నాయకురాలు తోట విజయలక్ష్మి పరామర్శ



చోడవరం : చోడవరం పట్టణంలో ఇటీవల మృతి చెందిన ప్రముఖులు దేవరపల్లి సన్యాసిరావు కుటుంబ సభ్యులను బి.జె.పి. మాజీ జిల్లా అధ్యక్షురాలు తోట విజయలక్ష్మి బుధవారం పరామర్శించారు. ఆయనలేని లోటు తీరనిదని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి మండల అధ్యక్షులు దేవరపల్లి చంటి, దేవరపల్లి వెంకట అప్పారావు, భక్త సాయిరాం, టౌన్ అధ్యక్షులు పోతల శ్రీను, గోపి, పసుమర్తి లక్ష్మణ్‌రావు, గొట్లా చిన్న, రావి ప్రసాద్, మరిలోతు భాస్కర్ తదితరులు ఉన్నారు.

**CHANGE OF NAME**

**I, KILLARAPU SREENU VASU**
S/O KILLARAPU
VENKATESWARA RAO,
**Resident of**
D.No. 1-2-98, Near water tank,
Akkireddipalem, BHPV, Pedagantyada,
Visakhapatnam, AP
**hereby declared that changed my old name**
**KILLARAPU SREENU VASU**
**to new name**
**KILARAPU SRINIVAS**
**I request all to consider my name**
**KILARAPU SRINIVAS**
**S/O. KILARAPU VENKATESWARA RAO**

**IN THE HONOURABLE COURT OF THE XI ADDL DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**O.S.548/2018**

**Between :**
**Bora Ramu ...Plaintiff**
**And :**
**Smt. Bora Guramma & 15 others ...Defendants**

**NOTICE**

**To,**
**1. Bosa Sumathi W/o Ramana, Aged about 30 years, D/No 1-72, New Paradesipalem, Visakhapatnam Rural, Visakhapatnam-531163 (Defendant No.3).**
**2. Bora Rasayya S/o.late Ramulu, Aged about 52 years, D/No 1-71, New Paradesipalem, Visakhapatnam Rural, Visakhapatnam-531163 (Defendant No.15).**

Please take notice that the above named petitioner has instituted the above said suit against you and the same stands posted to **14-08-2019** for your appearance, on that day at **10:30 A.M.** You should appear before the aforesaid Honourable Court either in person or through an advocate without fail; else the matter will be determined in your absence as ex-parte. Hence this notice.

**Tenneti Viswanatha Sastry & Co.**
**Neelapu Suri Babu**
**Advocate**
D.No.14-37-28, Tenneti House, Maharanipeta,
Z.P.Junction, Visakhapatnam-530002.
**Cell : 9292302858**

# పెద్దబజార్ చేపల మార్కెట్ అభివృద్ధి



భీమునిపట్నం: స్థానిక పెద్ద బజార్ చేపల మార్కెట్ ను సుమారు ముప్పయి లక్షలతో అభివృద్ధి చేస్తామని వైసీపీ నాయకుడు ఎం మహేష్ తెలిపారు. మంగళవారం మత్స్య శాఖ జెడి పి కోటేశ్వర రావు ఇతర అధికారులతో కలిసి మార్కెట్ పర్యటించారు. అక్కడ కూరగాయల దుకాణ దారులను, చేపలు అమ్మే మత్స్యకారుల మహిళలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.మె యిన్ రోడ్ పై చేపల మార్కెట్ విక్రయాలు చేస్తుండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతుంది అని, మార్కెట్ లోనే చేపలు విక్ర యించు కోవడా నికి ఏర్పాటు చేయాలని జెడి ని కోరారు. జీడి స్పందిస్తూ తమ శాఖ ద్వారా పదిహేను లక్షలు అందిస్తామని చెప్పారు దీని పై మహేష్ స్పందిస్తూ ఏం ఎల్ ఏ నిధులు నుంచి పధి లక్షలు జీ. వి ఏం సి నుంచి ఐదు లక్షలు మంజూరు చేయిస్తామని చెప్పారు.ఇతర వ్యాపారులు కూడా ఇది వరకు కేటాయించి న షాపులు లోకి వెళ్ళా లని తెలిపారు. అనంతరం బీచ్ తీరాన్ని పరిశీలించారు ఇక్కడ ఎగువపే ట,బోయి వీధి, తోట వీధి,అలాగే ప్రక్కనే ఉన్న అన్నవరం నాగ మయ్య పాలెం , ప్రాంతాలకు చెందిన మత్స్య కారుల పడవలు ,తెప్పలు తీరం దగ్గర ఉంచుతా మని అధికారులకు మత్స్యకారులు వివరించారు.తూఫాన్ లు వచ్చినప్పుడు అలలు ఉధృతంగా వస్తే బోటులు చాలావరకు దెబ్బ తింటున్నా యని వాటికి రక్షణ ఏర్పాటు చేయా లని వారు కోరారు . మత్స్య కార శాఖ జెడి పి కోటేశ్వర రావు మాట్లాడుతూ ఈ సమస్య లేకుండా వుండాలంటే ఇక్కడ బ్రేక్ వాల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సి హెచ్ గోవిందరావు,. మత్స్యశాఖ అధికారులు పి.లక్ష్మణరావు, శ్రీనివాసరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయుకులు, జీవియంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ఆర్టీసి కార్మికులు ధర్నా



ధర్నా చేస్తున్న ఆర్టీసి కార్మికులు

నర్సీపట్నం : డిపోలో ఉన్న సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విశాఖజిల్లా నేషనల్ మజ్దూరు యూనియన్ రీజనల్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆర్టీసి డిపో వద్ద కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా యూనియన్ డిపో అధ్యక్షులు కోలా శంకరరావు, బి.రమణ మాట్లాడుతూ రీజనల్ మేనేజర్ జిల్లాలో కార్మిక సమస్యలు గాలికి వదిలి కార్మికులకు ఇష్టం లేని డిజిటల్ చార్టు అమలు చేయడానికి చూస్తున్నారన్నారు. కావున కార్మికులకు నష్టం కలిగించు డిజిటల్ చార్టులపై ఒత్తిడి తేవాలన్నారు.

కొన్ని డిపోల కామన్ సర్వీసులకు సరిపడు రన్నింగ్ టైములకి కిలో మీటరులను ఒకే విధంగా సరి చేయాలన్నారు. 25 నార్మ్స్ ప్రకారం జిల్లాలో ఎడిసి, కంట్రోలర్ ప్రమోషన్‌లు వెంటనే ఇవ్వాలన్నారు. జిల్లాలో నైట్ ఔట్ సర్వీసు లకు రెస్టు రూములు వసతి ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో చట్టవ్యతిరేక ఓటి డ్యూటిలను వెంటనే సరి చేయా లన్నారు.

ఈ ధర్నాలో కార్మికులు నూకరాజు, శ్రీనివాస్, మహాలక్ష్మి, పికె.రావు, డివిఎన్.రావు, పిఆర్.బాబు పాల్గొన్నారు.

# నోటరీ ఫీజులపై ప్రజలు ఆందోళన

యానాం : నోటరీ చేయడానికి గాను యానాంలో అధికంగా ఫీజులు చెల్లించవలసిన పరిస్థితి ఏర్పడడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా పుదుచ్చేరి గృహ నిర్మాణ పథకానికి దరఖాస్తు చేసుకొనే వారిలో కొంతమందికి నోటరీ చేయించవలసిన అవసరం ఏర్పడుతుంది. దీంతో నోటరీ కోసం వెళ్ళి ప్రజలకు అధికంగా ఫీజులు చెల్లించవలసి వస్తుందని, అంతమొత్తంలో చెల్లించలేక ఆర్థికంగా ఇబ్బందులకు గురి అవుతున్నామని ఆవేదనకు గురి అవుతున్నామన్నారు. యానాంలో ఇద్దరు నోటరీలు వారు ఇష్టారాజ్యంగా వెయ్యిరూపాయల నుండి 2వేలు వరకు ఫీజులు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఒక నోటరీకి రూ.200లు ఫీజు వుండగా దీనికి మించి ఫీజులు వసూళ్ళు చేస్తున్న వారిపై స్థానిక పరిపాలనాధికారి శివరాజ్‌మీనా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏళ్ళ తరబడి సాగుతున్న వసూళ్ళపై ఢిల్లీ, పుదుచ్చేరి నోటరీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ జనరల్‌కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఏపీలో నోటరీ ఫీజులు తక్కువుగా వుంటే యానాంలో అధిక మొత్తంలో వసూళ్ళు చేయడంపై సమగ్ర దర్యాప్తు చేసి చట్టపరంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నోటరీ ఫీజులు వసూళ్ళపై ఎటువంటి రశీదులు ఇవ్వడం లేదని, ఇవ్వకపోతే నోటరీ చేయడం లేదని ఏపీ నుండి నోటరీ చేయిస్తే సంబంధిత అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి అవి చెల్లవని, యానాం నోటరీల దగ్గర చేయించుకోవాలని బెదిరిస్తున్నారని ప్రజలు ఆరోపించారు.

# ఘనంగా ఎమ్మెల్యే ధర్మశ్రీ పుట్టిన రోజు వేడుకలు



జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

రోలుగుంట : చోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పుట్టిన రోజు వేడుకలను బుధవారం మండలంలో వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలు రోలుగుంట రామ మందిరం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మడ్డు అప్పలనాయుడు, యర్రంశెట్టి శ్రీనివాస్, పోతుల శ్రీనివాస్, వెంకట్రావు, భాస్కరరావు సూరిబాబు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐ బ్యాంకు సేవలపై ఖాతాదారులు అసంతృప్తి



యానాం : ఎస్‌బిఐ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు చేస్తున్న సేవలు నిర్లక్ష్య ధోరణికి అర్థవ పడుతుందంటూ ఖాతాదారులు అసంతప్తి, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం బ్యాంకులో నగదు పొదుపు, విత్‌డ్రాలు చేసేందుకు వెళ్ళగా ఒక ఉద్యోగితో ఖాతాదారులకు చెల్లింపులు చేస్తున్నారని, మిగిలిన కౌంటర్‌లో ఎవరూ లేకపోవడంతో ఖాతాదారులు బారులు తీరి గంటల తరబడి వేచి వుండడం జరుగుతుందని అసంతృప్తిని వ్యక్తపరచారు. ఎటిఎం కార్డుల ద్వారా నగదు పొదుపు, విత్‌డ్రాలు అందుబాటులో వున్నాయంటూ బ్యాంకు సిబ్బంది చెబుతున్నారని, కాని ఆ విధంగా సేవలు అందుబాటులో లేవన్నారు. ఎటిఎంలో కొంత వ్యవధిలోని నగదు వుండటం లేదన్నారు. సీనియర్ సిటిజన్‌లకు, వృద్ధులకు నగదు చెల్లింపులలో వారిని పట్టించుకునే పరిస్థితులు కన్పించడం లేదు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఖాతాదారులు పడరాని పాట్లు పడుతున్న ఇవి ఏమి బ్యాంకు మేనేజరు, సిబ్బంది పట్టించుకోవడం లేదని ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ పథకాలు ద్వారా బ్యాంకులో వేసి డిపా జిట్‌లు ప్రజలకు నేరుగా అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వితంతు, వృద్ధులు, దివ్యాంగులకు బ్యాంకు ఖాతాకు డిపోజిట్ చేయకుండా ఇంటింటికి వెళ్ళి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో వున్న బ్యాంకు మేనేజర్లు గృహ దారులకు మెరుగైన సేవలు అందించే వారని, నేడు ఆ పరిస్థితులు లేవని బ్యాంకు సేవలపై ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని, అలాగే ప్రభుత్వ నిధులు బ్యాంకులో డిపాజిట్ చేయకుండా పుదుచ్చేరి కోపరేటివ్ బ్యాంకులో ఆ నిధులు డిపాజిట్ చేసి ఆ బ్యాంకు ద్వారా ప్రజలకు సేవలు అందించాలని ఖాతాదారులు డిమాండ్ చేశారు. ఈ విష యంపై పుదుచ్చేరి ఆరోగ్యశాఖమంత్రి మల్లాడి కృష్ణారావు, పరిపాలనాధికారి శివరాజ్ మీనా, మున్సిపల్ కమిషనర్ జి.సరోజ నీలు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# చోడవరంలో ఘనంగా ఎమ్మెల్యే ధర్మశ్రీ జన్మదిన వేడుకలు

## పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులు

చోడవరం : చోడవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. చోడవరం పట్టణంలో వై.సి.పీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ధర్మశ్రీ సోదరులు పప్పల రమణమూర్తి, జయదేవ్, పార్టీ మండల శాఖ అధ్యక్షులు పల్లా నరసింగరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, టౌన్ అధ్యక్షులు పుల్లేటి వెంకటరావు కాంగ్రేగుల డేవిడ్, తదితరుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక అతిధులుగా ఈ టీవి జబర్దస్త్ ఫేమ్ చమక్ చంద్ర(సత్తిపండు) పాల్గొని పుట్టినరోజు కేక్ కట్ చేసి, త్వరలోనే ధర్మశ్రీని రాష్ట్రమంత్రిగా చూడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రత్యేక ఎట్రాక్షన్‌గా ధర్మశ్రీ తనయుడు సూర్య పాల్గొని పార్టీ అభిమానులు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం స్థానిక సిహెచ్.సిలో పేదలకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ప్రేమ సమాజంలోని పిల్లలకు అన్నదానం నిర్వహించారు. దేవాలయాల వద్ద బిక్షాటన చేస్తున్న వారికి దుప్పట్లు పంపిణీ చేశారు. అంభేరుపురంలో మాజీ ఎంపిటీసీ సభ్యులు సూరిశెట్టి గోవింద, శరగడం నాగేశ్వరరావు పార్టీ నాయకులు ఆధ్వర్యంలో విద్యార్ధులకు పుస్తకాలు, స్వీట్లు పంపిణీ చేశారు. పీలా వెంకటరమణ, దాడి ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎంపీటీసీతనకళ్ల దేముళ్ళు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అలాగే శరగడం రామకృష్ణ,



గోవాడలో ధర్మశ్రీ సోదరుడు జయదేవ్, ఏడువాక సత్యారావు తదితరుల చేతుల మీదుగా వస్త్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

దాడి వెంకటఅప్పారావు ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు జరిపారు. గోవాడలో పార్టీ జిల్లా కార్యదర్శి ఏడువాక సత్యారావు ఆధ్వర్యంలోను, గోవాడ షుగర్ ఫ్యాక్టరీ యూనియన్ నాయకులు కె.బాష్కరరావు, ఎమ్మెల్యే సోదరుడు మురళీ, పార్టీ సీనియర్ నాయకులు అల్లం రామ అప్పారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. లక్ష్మిపురంలో మాజీ సర్పంచ్ శిరిశోళ్ల ఆదిగణపతినాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సోదరులుతో కలసి మొక్కలను నాటారు.జుత్తాడలో దొడ్డి ప్రసాద్, గజపతినగరంలో మాజీ సర్పంచ మళ్ల శ్రీనివాసరావు, జుత్తాడ సోమేశ్వరరావు, శరగడం జగ్గారావు, కనిశెట్టి దుర్గునాయుడు తదితరుల ఆధ్వర్యంలోను...

అలాగే చోడవరం పట్టణ మహిళా అధ్యక్షురాలు అల్లాడ భవాని ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.పెద్ద సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



చోడవరంలో పార్టీ కార్యాలయంలో వేడుకలలో పాల్గొన్న జబర్దస్త్ ఫేమ్ చమక్ చంద్ర తదితరులు



వై యెస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చోడవరం శాసన సభ్యులు కరణం ధర్మ జన్మదినం సందర్భంగా వనప్రస్థాం ఓల్డ్ ఏజ్ హోమ్ (పి ఆర్ గార్డెన్స్) నందు మరియు సాయి సుధా గోల్డ్ ఏజ్ హోమ్ (104 ఏరియా) మర్రిపాలెం నందు మరియు పలుచోట్ల అన్నదానం మరియు వస్త్రదానం కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ విజయ గ్రూప్ చైర్మన్ ఆరుమళ్ళ మనోజ్ కుమార్, లెజెండ్ కంపెనీ గోవింద్, అమర్ కాన్సెప్ట్ స్కూల్ అమర్, యమ్. జి ఇన్ఫ్రా గురునాథ్, వై యెస్ ఆర్ కాంగ్రెస్ యూత్ లీడర్ అంబటి శైలేష్ పాల్గొన్నారు.

## పర్వతారోహకుడు కోరికల సూర్య ప్రకాష్ కు సత్కారం..!



నెల్లూరు : పర్వతారోహకుడు కోరికల సూర్య ప్రకాష్ ను సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నెల్లూరులోని ఆయన స్వగృహంలో శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రపంచంలో ఎత్తైన పర్వతాలు అధిరోహించిన ఘనతను సాధించినందుకు గాను తాను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని. ,మరిన్ని పర్వతాలను అధిరోహించి ఆంధ్రప్రదేశ్ కీర్తిని ప్రపంచ స్థాయిలో చాటిచెప్పాలని, అందుకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు. అలాగే నేటి యువతరానికి సూర్యప్రకాష్ స్ఫూర్తిదాయకం కావాలని కోరారు. ఈ సందర్భంగా పర్వతారోహకుడు కోరికల సూర్యప్రకాష్ మాట్లాడుతూ సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఇచ్చిన సత్కారానికి.,సూచనలు సలహాలతో మరింత ముందుకెళ్ళుతానని ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలకు కుర్చీల వితరణ ..



కంచరపాలెం : స్థానిక జీవీఎంసీ 36 వార్డ్ రామ్మూర్తి పంతులపేట గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలకు బుధవారం కుర్చీల వితరణ కార్యక్రమం జరిగింది .వార్డు వైసిపి నాయకులు కర్రి రాజేష్ ఆ ఆధ్వర్యములో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు పార్టీ శ్రేణులు స్థానికులు మహిళలు పాల్గొన్నారు .ఈ సందర్భముగా వైసీపీ నాయకుడు రాజేష్ మాట్లాడుతూ అమ్మ వడి పథకం యావత్ రాష్ట్రంలో విశేష స్పందన లభిస్తుందని స్కూలు పంపించే ప్రతి తల్లికి ఏడాదికి రూ 15 వేల రూపాయలు తమ తమ అకౌంట్లలో జమ చేస్తారని ఈ పథకం రాష్ట్రంలో 43 లక్షల మందికి లబ్ధి చేకూరుస్తుందని ఆయన గుర్తు చేశారు అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు సదుపాయాలు వంటి వాటిపై బడ్జెట్ కేటాయించడం చాలా ఆనందదాయకమన్నారు .ఈ నేపథ్యంలో ఈ రోజు పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ల విజయప్రసాద్ ఆదేశాల మేరకు నా చేతుల మీదుగా ప్రభుత్వ పాఠశాలకు కుర్చీలు పుస్తకాలు అందించడం చాలు నాకు ఆనందదాయకం మన్నారు . భవిష్యత్తులో మరిన్ని సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఆయన భరోసానిచ్చారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానపాధ్యాయుడు ఆర్ శ్రీనివాసరావు, దేశెట్టి శ్రీధర్ ,టి గురుమూర్తి, పట్నాయక్ ,పళ్ల ఎర్ని కుమార్ పి గురునాథ్ , పి కనక రాజు పెంటకోట ప్రకాష్ , మరియు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

## పదవీ విరమణ చేసిన వారికి సన్మానం



విశాఖపట్నం జిల్లా పోలీసు కార్యాలయములో బుధవారం పదవీవిరమణ చేసిన వారి వివరాలు: 1. శ్రీ డి.జె.వినోద్ కుమార్., ఎ.ఆర్.ఎస్.ఐ., ఆర్మడు రిజర్వు, కైలాసగిరి, విశాఖపట్నం . 2. శ్రీ కె.వెంకటేశ్వరరావు, ఎ.ఎస్.ఐ., కోట ఉరట్ల పోలీసు స్టేషన్, విశాఖపట్నం జిల్లా, దవీవిరమణ పొందిన దంపతులకు జిల్లా ఎస్.పి. తమ కార్యాలయములో పూలమాల వేసి దుస్సాలువతో ఘనంగా సన్మానం చేశారు. వీరు జిల్లా పోలీసు శాఖకు అందించిన సేవలకు గుర్తుగా వీరందరికి ప్రసంశాపత్రం. బహుమతులను ఆందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి., బాబూజీ అట్టాడ ఐ.పి.ఎస్., మాట్లాడుతూ వినోద్ కుమార్ ఆర్మడు రిజర్వు విభాగంలో జిల్లా పోలీసులకు సుపరిచితుడు కఠినమైన శిక్షణకు ఇతను మారుపేరని, ఇతని వద్ద శిక్షణను తీసుకోని జిల్లా పోలీసులు ఉండరని అన్నారు, జిల్లా స్పెషల్ పార్టీల నుంచి పోలీసు స్టేషన్లలో సిబ్బంది వరకు చక్కని మెలకువలతో కూడిన శిక్షకుడిగా జిల్లా ఆర్మడు రిజర్వు విభాగంలో మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఇతని సేవలకు గుర్తింపుగా 1. సేవాపతకం, 2.ఉత్తమ సేవాపతకం, 3. అతి ఉత్కృష్ట సేవాపతకం వచ్చాయి. ప్రజల కోసం అహర్నిశలు శ్రమించే క్రమంలో ఎన్నో ఒత్తిళ్ళు ఎదుర్కోవడం సర్వసాధారణం అన్నారు. భవిష్యత్తులో వీరికి ఎలాంటి అవసరం ఉన్నా పోలీసు కుటుంబ సభ్యునిగా తాను అందుబాటులో ఉంటానని జిల్లా ఎస్.పి అన్నారు. తెలియజేశారు.

ఈ కార్యక్రమములో శ్రీ ఎస్.అప్పలనాయుడు, డి.ఎస్.పి. డి.ఎస్.బి - శ్రీ ఆర్.పి.ఎల్.శాంతికుమార్, డి.ఎస్.పి., డి.ఎ.ఆర్ - జి.వి.రమణ, ఎల్.రేవతమ్మ ఇన్స్ పెక్టర్స్ డి.ఎస్.బి - ఎమ్.వి.రమణ, రిజర్వు ఇన్ పెక్టర్ మరియు డి.పి.ఓ., సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాత కుల సమస్యలను పరిష్కరించాలి



విశాఖపట్నంః యాత కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలి ? పెందుర్తి ఎమ్మెల్యే ఆదీప్ రాజుని కలిసి.. యాత కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్న.. ఉత్తరాంధ్ర యాత శెట్టిబలిజ సంక్షేమ సాంస్కృతిక సేవా సంఘం అధ్యక్షులు పిల్లి నూకరాజు .. సంఘ విద్యార్థి యువజన విభాగం అధ్యక్షులు వడిశల రాజుగౌడ్ యాత ,ఉత్తరాంధ్ర యాత్ర శెట్టి బలిజలు అందర్నీ బీసీలో ఏలో ఉంచాలి. అత్యంత వెనుకబడిన ఉత్తరాంధ్ర యాత శెట్టిబలిజ కులం లో గల విద్యార్థులు యువజనుల కోసం పాటుపడాలని, అదేవిధంగా యాత కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి జగన్మోహన్ రెడ్డికి తెలియచేయాలని అభివృద్ధి చేసేందుకు విద్యార్థి, యువజనులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా రానున్న పంచాయతీ, మున్సిపల్ ఎలక్షన్లలో ఉత్తరాంధ్ర యాత కులాన్ని సంఘటిత పరచాలని సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లి నూకరాజు దిశానిర్దేశం చేశారు, విశాఖలో లక్షా 60వేలమంది యాత కులస్తులు అత్యంత వెనుకబడి ఉన్నారని, వారి కుటుంబాలను ఆదుకోవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని.. అదేవిధంగా సంఘం తరఫున విద్యార్థినీ విద్యార్థులకు అండగా ఉంటూ వారు ఉన్నత చదువులు అభ్యసించి అభివృద్ధి చెందేందుకు సామాజికంగా యాత కులం అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తున్నామని సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లి నూకరాజుగారు తెలిపారు.

## డాక్టర్ రాజేంద్రప్రసాద్ కు అరుదైన అవార్డు




విశాఖపట్నం : నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ వారు చేపట్టిన హాల్ అఫ్ ఫేమ్ అవార్డ్స 2019 లో భాగంగా దేశంలో వివిధ రంగాలకు చెందిన ప్రతిభావంతులకు గత నాలుగు సంవత్సరాలుగా అవార్డులు అందచేస్తున్న విషయము తెలిసినదే. అయితే ఈ సంవత్సరము వైద్య రంగానికి చెందిన విశిష్ట వైద్య సేవలు అందిస్తున్నవిశాఖపట్నం మైక్యూర్ ఆసుపత్రి కన్సల్టెంట్ , ప్రముఖ గుండె శస్త్ర చికిత్స ప్రవీణులు డాక్టర్ టి. రాజేంద్రప్రసాద్ కు ఈ ప్రతిభా పురస్కారము లభించింది. ఈ పురస్కార కార్యక్రమము ది ఎంబసి ఆఫ్ రష్యన్ ఫెడరేషన్ , న్యూ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో దేశ విదేశాలలో గల వివిధ రంగాలకు చెందిన ప్రతిభావంతులు , శ్రేష్ఠుల నడుమ వైభవముగా కొనసాగింది. తన కు ఇటువంటి అవార్డు రావటానికి ప్రజలు ఆయనపై ఉంచిన విశ్వాసము , మరియు అందుబాటులో కి వచ్చిన అధునాతన వైద్య పరికరాలు ప్రధాన కారణాలుగా నిలుస్తాయని డాక్టర్ టి. రాజేంద్ర ప్రసాద్ తన అభిప్రాయాన్ని , ఆనందాన్ని వ్యక్తం చేశారు.



ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘము కు జరిగిన ఎన్నికలలో ఫార్మసీ కాలేజి లో సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న సవర దావీదురావు ఉపాధ్యక్షుడు గా ఎన్నికైన సందర్భముగా ఏయూ బిసి ఉద్యోగుల సంఘం నాయకులు జె.నాగేశ్వరరావు, టి.సాయి బల రాం, కె. ధనుంజేయరావు, ఎ. సతీష్ లు పుష్పగుచ్ఛాం అందించి శుభాకాంక్షలు తెలియపర్చడం జరిగింది.



ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారి విశాఖపట్నానికి విచ్చేసిన గౌరవనీయులు బిశ్వ భూషణ్ హరి చందన్ మర్యాద పూర్వకంగా కలిసి వివిధ అంశాలపై చర్చించడం జరిగింది. ముఖ్యంగా ఈ భేటీలో ఉత్తరాంధ్రలో ప్రధాన సామాజిక సమస్యలు అయినటువంటి వలసలు, ఉద్దానం కిడ్నీ బాధితుల అంశం, గిరిజన యూనివర్సిటీ, గిరిజన చట్టాలు వాటి హక్కులు అమలు అనే ముఖ్య అంశాలమీద పూర్తిస్థాయి సమాచారం అందించడం జరిగింది. దీనికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ తన వంతుగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తానని, నూతన ప్రభుత్వానికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని స్పష్టం చేయడం జరిగింది. ఈ భేటీలో పబ్లిక్ పాలసీ నిపుణులు, రాజకీయ విశ్లేషకులు రవికుమార్, వ్యక్తిత్వ వికాస నిపుణులు, లీగల్ కన్సల్టెంట్, సామాజిక కార్యకర్త సురేష్ బేతా పాల్గొనడం జరిగింది.

## సీఎం సహాయనిధి అందజేసిన కె కె రాజు



విశాఖపట్నం : 34 వార్డు చెందిన ఎం.వెంకట్రారావు, మరియు పేశీటకోట. వరాహజగన్నాథ రావు లు అనారోగ్యంతో బాధపడుతున్నరు. వీరు ఇరువురు సీఎం సహాయనిధి నుంచి సహకారం అందించాల్సిందిగా ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు ను గతంలో ఆశ్రయించారు. ఈ విషయంపై తక్షణమే స్పందించిన కె కె రాజు ముఖ్యమంత్రి కార్యాలయం కు వివరాలు పంపించి ముఖ్యమంత్రి సహానిది మంజూరు కు కృషి చేసారు ఆ ఎల్ వో సి ను బుధవారం ఎం వెంకట రావు కు 1.20,000, పేశీటకోట వరాహ జగన్నాథ రావు కుటుంబ సభ్యులు కీ,1.50,000, అందజేశారు . ఈ కార్యక్రమంలో 34 వార్డు ప్రెసిడెంట్ పైడి రమణ, గుజ్జు వెంకట్ రెడ్డి, హరి పట్నాయక్, రాయుడు శ్రీను, బి.గోవింద్, సన్నీ,నానిబాబు, పీ విశ్వనాధ్ రాజు తదితరులు పాల్గొన్నారు.



మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సనపల భానుప్రకాష్ ధన సహాయంతో మాధవ యువజన సమాజం గ్రంథాలయంకు 50 పుస్తకాలు అందజేయటం జరిగింది.

## జీవ వ్యర్థాల నిర్వహణపై అవగాహన అవసరం: కలెక్టర్

ఖమ్మం : జీవ వ్యర్థాల నిర్వహణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. జీవ వ్యర్థా లతో కలిగే అనర్థాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో కాలుష్య నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో జీవ వ్యర్థాల నిర్వహణ కార్యక్రమంపై ప్రభుత్వ, ప్రయివేటు వైద్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రుల్లో సిబ్బందికి తర్ఫీదునిచ్చి జీవ వ్యర్థాల తొలగింపును పటిష్ఠంగా అమలు చేయాలన్నారు. జిల్లా స్థాయిలో మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. మున్సిపాలిటీ ట్రాక్టర్లలో వ్యర్థాలను తరలించవద్దని స్పష్టం చేశారు.

# ఉద్యోగి చేసిన సేవలే గుర్తింపు నిస్తాయి

## ఆర్.జె.డి. ఎం. బాలగంగాధ తిలక్



విశాఖపట్నం : ఉద్యోగి చేసిన సేవలే గుర్తింపు నిస్తాయని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఎం. బాలగంగాధర్ తిలక్ పేర్కొన్నారు. బుధవారం ఉప సంచాలకులు, సమాచార పౌర సంబంధాల శాఖలో పదవీ విరమణ చేసిన ఆఫీసు సబార్డినేట్ వి. పైడిరాజు, గత నెలలో పదవీ విరమణ చేసిన టి. వెంకటరావులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార శాఖలోని వివిధ కార్యాలయాల్లో పైడిరాజు, వెంకటరావులు పనిచేశారని, అన్నికార్యాలయాల్లో మంచి పేరు సంపాదించారన్నారు. ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని పేర్కొన్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా పనిచేసారన్నారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలు గూర్చి ఆయన కొనియాడారు. ఉప సంచాలకులు వి. మణిరాం మాట్లాడుతూ పైడిరాజు, వెంకటరావులు చేసిన సేవలు మరువలేనివని, ప్రెస్ క్లిప్పింగ్స్ విధులు బాగా నిర్వర్తించారన్నారు. డివిజనల్ పౌర సంబంధాల అధికారి డి. సాయిబాబా ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్.జె.డి. కార్యాలయం పర్యవేక్షకులు జి.వి.ప్రసాద్, సహాయ పౌర సంబంధాల అధికారి నత్తల రాజు, లైబ్రేరియన్ ఝాన్సీ, తదితరులు మాట్లాడారు. టైపిస్టు వెంకటరావు, ఓ.ఎస్. పైడిరాజులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం డివిజనల్ పౌర సంబంధాల అధికారిణి కె. సుమిత్రాదేవి, ఎ.వి.ఎస్. బి. కృష్ణారావు, సీనియర్ సహాయకులు వి.శ్రీనివాసరావు, పబ్లిసిటి అసిస్టెంట్ వెంకటరావు, టైపిస్టులు జి.పి. భారతి, పి. ఇందిరాదేవి, పిడియస్ఎన్ మూర్తి, దాసు, వెంకటరావు, పైడిరాజుల కుటుంబ సభ్యులు, ఓ.ఎస్.లు కృష్ణ, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ భాగంగా డా. వైయస్ఆర్ సిటీ సెంట్రల్ పార్క్ పర్యటన





గౌ. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ బిశ్వభూషన్ హరిచందన్ పర్యటనలో భాగంగా డా. వైయస్ రాజశేఖర రెడ్డి సిటీ సెంట్రల్ పార్క్ ను బ్యాటరీ వెహికిల్ లో పార్క్ అంతా కలియతిరిగారు. అనంతరం మ్యూజికల్ ఫౌంటెన్ ను తిలకించారు. పార్కులో ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన చూసి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, వీఎంఆర్డీఎ కమీషనర్ పి. కోటీశ్వరరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎల్ శివశంకర్, ట్రైనీ కలెక్టర్కా ప్రతిష్ఠ, వీఎంఆర్డీఎ కార్యదర్శి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం దేవస్ధాన ప్రమాదంలో చనిపోయిన భవానీ కుటుంబానికి 25లక్షల నష్ట పరిహారం ఇవ్వాలి

### దేవస్థానంలో శాస్వత ఉద్యోగం కల్పించాలి

### సిపిఎం గ్రేటర్ విశాఖ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్

విశాఖపట్నం: బుధవారం సింహాచలం వరహలక్ష్మినరసింహాస్వామి దర్శనానికి వచ్చిన సబ్బవరం మండలం పెదనాయుడుపాలెం గ్రామానికి చెందిన భవానీ(27)పై బండరాళ్ళు పడి మరణించింది. దీనికి పూర్తి బాధ్యత దేవస్థాన యాజమాన్యం, ప్రభుత్వం బాధ్యత వహించాలని సిపిఎం గ్రేటర్ విశాఖ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ డిమాండ్ చేసారు. ఆమె కుటుంబానికి సిపిఎం పార్టీ తీవ్ర సంతాపాన్ని తెలుపుతుంది. మృతురాలి కుటుంబానికి 25లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, దేవస్థానంలో శాస్వత ఉద్యోగం కల్పించాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. వెంటనే గౌరవ శాసనసభ్యులు, జిల్లా మంత్రివర్యులు బాధ్యత వహించి ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కోరుతున్నాం. భవానీ ఎంబిఏ పూర్తిచేసి ఆ కుటుంబానికి చేదోడువాదోడుగా వుంది. దైవ దర్శనానికి వచ్చి ప్రమాదంలో చనిపోవడం బాధకరం. దీనికి కాంట్రాక్టర్ మరియు దేవస్థానం అధికారుల నిర్లక్ష్యమే కారణం. భవిష్యత్‌లో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు దేవస్థానం యాజమాన్యం తీసుకోవాలని కోరుతున్నాం. ప్రమాదంలో గాయపడినవారికి పూర్తి వైద్య సేవలు అందించాలని కోరుతున్నాం.

## నేడు తల్లిపాల వారోత్సవాల ర్యాలీ

### ఐసీడీఎస్ పథక సంచాలకులు

శ్రీకాకుళంః నేడు తల్లిపాల వారోత్సవాల ర్యాలీని నిర్వహించనున్నట్లు జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు కె.నాగమణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు నెల 1 వ తేదీ నుండి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తల్లిపాల ప్రాధాన్యత మరియు ఆవశ్యకతపై అవగాహన కలిగించు నిమిత్తం ర్యాలీలు నిర్వహించనున్నట్లు ఆమె తెలియచేసారు. ఆగస్టు 1 వతేదీన ఉదయం 9 గం.ల నుండి 11.30 గం.ల వరకు ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు స్థాయిలలో తల్లి పాల వారోత్సవాల ర్యాలీని నిర్వహిస్తామని, కిశోరీ బాలికలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఎన్.జి.ఓ.లు ఈ ర్యాలీలో పాల్గొంటారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో సమావేశాలు నిర్వహించడం, తల్లిపాల ఆవశ్యకతపై చర్చలు జరపడం వంటి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. 2వ తేదీన కళాశాల స్థాయి విద్యార్థులకు, కిశోరీ బాలికలకు జిల్లా స్థాయిలోను, రెవెన్యూ డివిజన్ స్థాయిలోను మరియు ఐసిడిఎస్ ప్రాజెక్టు స్థాయిలలోను వ్యక్తృత్వపు పోటీలు నిర్వహించనున్నామని మరియు అంగన్వాడీ కేంద్రాలలో ఎ.ఎన్.ఎం.లు, ఆశావర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు, కిశోరీ బాలికలచే చర్చా కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని, 3 వ తేదీన లైవ్ ఇన్ రేడియో మరియు టి.వి. కార్యక్రమాలను జిల్లా స్థాయి, డివిజనల్ స్థాయిలలో నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమంలో సీడీపీఓలు, సూపర్ వైజర్లు పాల్గొంటారని చెప్పారు. 5 వ తేదీన అంగన్వాడీ మరియు ఆశా వర్కర్లు ఇంటింటికి పర్యటించి, గర్భిణీలకు, పాలిచ్చే తల్లులకు తల్లిపాలు ఆవశ్యకతపై అవగాహన కలిగిస్తారని తెలిపారు. 6వ తేదీన జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో వర్కుషాపు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు, గైనకాలజిస్టులు, వైద్య కళాశాల విద్యార్థులు, సీడీపీఓలు, సూపర్ వైజర్లు, ఎన్.జి.ఓ.లు, మీడియా తదితరులు పాల్గొంటారని తెలిపారు.

7వ తేదీన అంగన్వాడీ వర్కర్లు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, వారి భర్తలు, కుటుంబ సభ్యులతో అన్ని అంగన్వాడీ కేంద్రాలలోను అవగాహనా కార్యక్రమాలు జరుగుతాయని ఐసీడీఎస్. పి.డి. తెలియ చేసారు.

## నిన్నలు మరిచేలా నిన్ను ప్రేమిస్తాలే..



ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం సాహో. సుజీత్ దర్శకుడు. యు.వి.క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్, విక్రమ్ నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఏకకాలంలో తెరకెక్కిస్తున్నారు. శ్రద్ధాకపూర్ కథానాయిక. ఆగస్ట్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంలోని నిన్నలు మరిచేలా నిన్ను ప్రేమిస్తాలే..నీ కన్నులు అలిసేలా నే కనిపిస్తాలే అంటూ సాగే ఓ ప్రేమగీతం టీజర్‌ను విడుదల చేశారు. కృష్ణకాంత్ సాహిత్యం అందించిన ఈ పాటను హరిచరణ్‌శేషాద్రి, తులసీకుమార్ ఆలపించారు. గురు రంధ్వా స్వరకర్త. యూట్యూబ్‌లో ఈ గీతానికి చక్కటి ఆదరణ లభిస్తున్నది. యూరప్‌లోని అందమైన లొకేషన్లలో ఈ పాటను తెరకెక్కించారు. దాదాపు 300కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. జాకీష్రాఫ్, నీల్‌నితిన్ ముఖేష్, అరుణ్‌విజయ్, లాల్, వెన్నెల కిషోర్, ప్రకాష్ బెల్వాది, ఎవిలిన్‌శర్మ, చుంకిపాండే, మందిరాబేడీ, మహేష్ మంజ్రేకర్, టిను ఆనంద్, శరత్‌లోహితష్వా తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: మది, ఆర్ట్: సాబుసిరిల్, ఎడిటర్: శ్రీకర్‌ప్రసాద్, నేపథ్య సంగీతం: జిబ్రాన్, రచన-దర్శకత్వం: సుజీత్.

# చిత్రభాను

## దాని గురించి తల్లిదండ్రులతో ఎప్పుడూ మాట్లాడలేదన్న సోనాక్షి..



కాలం గడిచే కొద్ది భారతీయ సినీ రంగంలో చాలా మార్పులు వస్తున్నాయి. ఒకప్పుడు సినిమాల్లో చర్చించడానికి ఇష్టపడని ఋతుస్రావం, బహిరంగ మల విసర్జన లాంటి విషయాలను కూడా ఇపుడు బిగ్ స్క్రీన్ వరకు తీసుకొచ్చారు. ఎలాంటి అంశాలైనా నిర్మొహమాటంగా సినిమాల్లో చర్చిస్తున్నారు. బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ప్రస్తుతం నటిస్తున్న 'ఖాందానీ షాఫాఖానా' మూవీ కూడా ఇలాంటి కాన్సెప్టుతో రాబోతోంది. 'సెక్స్' అనే అంశాన్ని ఓపెన్‌గా చర్చిస్తూ సాగుతుంది. సెక్స్ అంశంపై ఫన్నీ కాన్సెప్టుతో రూపొందిన ఈ మూవీ ఆగస్టు 2న విడుదల కాబోతోంది. ఇందులో సోనాక్షి సెక్స్ గురించి ఓపెన్‌గా మాట్లాడే పాత్రలో కనిపించబోతోంది. 'ఖాందానీ షాఫాఖానా' సినిమా ప్రమోషన్లో భాగంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో సోనాక్షి సిన్హా మాట్లాడుతూ... 'తన తల్లిదండ్రులతో సెక్స్ గురించి ఎప్పుడూ మాట్లాడలేదని తెలిపారు. ఇలాంటి విషయాలన్నీ ఎక్కువగా తన సహచరులతోనే పంచుకునేదాన్ని అని వెల్లడించారు. 'ప్రతి ఒక్కరూ వారు ఎదిగే క్రమంలో సహ చరులతో సెక్స్ సంబంధమైన విషయాలు మాట్లాడతారు. కాలేజీ, స్కూల్ రోజుల్లో ఇదంతా సర్వసాధారణంగా జరిగే ప్రక్రియ. వారితో ఆ విషయాల గురించి ఓపెన్‌గా మాట్లాడటం వల్ల మనం చాలా విషయాలు తెలుసుకుంటాం. కానీ ఈ విషయాలు తల్లిదండ్రులతో మాట్లాడలేం. అలా జరిగేది కాదు అంతే.' అని సోనాక్షి సిన్హా తెలిపారు. నేను మాత్రమే కాదు... మన దేశంలో చాలా మంది తమ తల్లిదండ్రులతో సెక్స్ గురించి మాట్లాడరు. అక్కడ అలాంటి పరిస్థితి ఉండదు. అందుకే ఈ విషయాలన్నీ బయటి నుంచి తెలుసుకుంటారు. కానీ తల్లిదండ్రులే సెక్స్ గురించి పిల్లతో ఓపెన్‌గా మాట్లాడి వారికి అన్ని విషయాలు చెబితే ఎన్నో అనర్థాలను మనం అరికట్టవచ్చని సోనాక్షి తెలిపారు. ఈ సినిమా చూసిన తర్వాత మా తల్లిదండ్రులతో పాటు చాలా మంది తల్లిదండ్రుల్లో మార్పు వస్తుందని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఖాందానీ సఫాఖానా సినిమా విషయానికొస్తే.. ఈ చిత్రానికి శిల్పి దేశ్ గుప్తా దర్శకత్వం వహిస్తున్నారు. భూషణ్ కుమార్ నిర్మాత. సోనాక్షితో పాటు వరుణ్ శర్మ, అన్ను కపూర్, బాద్ షా ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.



## దుమ్ము దులిపేస్తున్న అల్లు అర్జున్..

టాలీవుడ్ స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ - హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం 'డీజే: దువ్వాడ జగన్నాథమ్'. దిల్ రాజు నిర్మించిన ఈ సినిమాలో బన్నీ సరసన పూజా హెగ్డే నటించింది. ఎన్నో అంచనాల నడుమ విడుదలైన 'డీజే'.. మొదట మిక్స్‌డ్ టాక్‌ను తెచ్చుకున్నప్పటికీ క్రమంగా హిట్ టాక్ సంపాదించింది. అంతేకాదు, భారీ కలెక్షన్లను సైతం సాధించింది. ఈ సినిమా బన్నీ కెరీర్‌లోనే అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా నిలిచింది. వెండితెరపైనే కాదు.. బుల్లితెరపైనా ఈ సినిమా రికార్డుల మోత మోగించింది. టెలివిజన్ ప్రీమియర్లో 'దువ్వాడ జగన్నాథమ్'కు రికార్డు స్థాయిలో 21.7 టీఆర్పీ వచ్చింది. 'బాహుబలి' మినహా మరే సినిమా కూడా ఈ స్థాయిలో టీఆర్పీ సాధించలేదు. 'శ్రీమంతుడు', 'ఫిదా' సినిమాలకు 21ం టీఆర్పీ రాగా.. వీటిని మించి డీజే రేటింగ్ ఉండటం గమనార్హం. ఎన్టీఆర్ నటించిన జనతాగ్యారేజ్ మూవీకి '20.7' టీఆర్పీ వచ్చింది. దీంతో అల్లు అర్జున్ సినిమా నాన్ బాహుబలి రికార్డును సాధించింది. ఇక, యూట్యూబ్‌లో సైతం ఈ సినిమా దుమ్ము దులిపేసింది. 'డీజే' పేరిట హిందీలో డబ్ అయిన ఈ సినిమా అత్యధిక వ్యూస్ సొంతం చేసుకుంది. ఆ మూవీ ఈ మధ్యనే 150 మిలియన్ వ్యూస్‌ను క్రాస్ చేసింది. అంతేకాదు, 4.9 లక్షల లైకులు వచ్చాయి. గతంలో బన్నీ సినిమా 'సరైనోడు' కూడా యూట్యూబ్‌లో రికార్డుల మీద రికార్డులు బ్రేక్ చేసింది. ఈ డబ్బింగ్ మూవీని ఏకంగా 145 మిలియన్ల మంది వీక్షించారు. సరైనోడుకి ఐదు లక్షలకి లైకులొచ్చాయి. అల్లు అర్జున్ నటించిన డీజే కూడా హిందీ వాళ్లకు తెగ నచ్చేసింది. ఆ మూవీకి కూడా 199 మిలియన్లకు పైగా వ్యూస్ వచ్చాయి. 6.07 లక్షల లైకులు వచ్చాయి. దీంతో వరుసగా రెండు సినిమాలకు యూట్యూబ్‌లో 150 మిలియన్లకుపైగా వ్యూస్ సంపాదించిన హీరోగా బన్నీ రికార్డులకెక్కాడు. దీంతో బన్నీ అభిమానులు ఖుషీ అయిపోతున్నారు. బన్నీ సినిమాలకు హిందీలో కూడా మంచి ఫాలోయింగ్ ఉందని చెప్పడానికి ఇదే నిదర్శనం. అందుకే అతడి సినిమా హిందీ డబ్బింగ్ హక్కులకు భారీ డిమాండ్ ఉంటుంది. గతంలో కూడా కొన్ని సినిమాలు మంచి వ్యూస్ సాధించాయి. దీంతో నిర్మాతలు ఈ విధంగా కూడా క్యాష్ చేసుకుంటున్నారు. 'జులాయి', 'సన్నాఫ్ సత్యమూర్తి' వంటి సూపర్ హిట్ చిత్రాల తర్వాత అల్లు అర్జున్ - త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో మరో సినిమా వస్తున్న విషయం తెలిసిందే. గీతా ఆర్ట్స్, హారిక అండ్ హాసిని క్రియేషన్స్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది. సంక్రాంతి కానుకగా రాబోతున్న ఈ సినిమాపై భారీ అంచనాలే ఉన్నాయి.






ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి, ఏపీఈపీడీసీఎల్ సీఎండీ నాగలక్ష్మి సెల్వరాజన్, ఎస్ఆర్ షాపింగ్ మాల్ అధినేత గోపీనాథ రెడ్డి, గీతం సంస్థల చైర్మన్ శ్రీభరత్

# జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశానికి సిద్ధం కావాలి

## జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్



విశాఖపట్నం: శనివారం జరగనున్న జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి సమావేశానికి పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత మొట్టమొదటి సమావేశం కావున ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో అధికారులు హాజరు కావాలన్నారు. డి.డి.ఆర్.సి. సమావేశానికి జిల్లా ఇన్చార్జి మంత్రి, జిల్లా మంత్రితో పాటు అన్ని పార్టీలకు చెందిన శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని, వారి సందేహాలకు ప్రశ్నలకు స్పష్టమైన సమాచారం తో క్షుణ్ణంగా సమాధానాలు చెప్పాలన్నారు. ఆ సమావేశానికి సమర్పించే నోట్ ను అధికారులే అవగాహనతో రూపొందింప జేయాలన్నారు. వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక, మత్స్య, ఉద్యానవన శాఖలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆర్థిక, భౌతిక లక్ష్యాలను తెలియజేయాలన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రగతి ని గూర్చి పూర్తి నివేదిక తయారు చేయాలన్నారు. 21వ తేదీన టూరిజం శాఖ మంత్రి నిర్వహించిన సమావేశంలో వారి ఆదేశాలను అనుసరించి మినిట్స్‌ను అధికారులకు పంపించడం అయినదని, వాటిపై వివిధ శాఖల వారు తీసుకున్న చర్యల నివేదికను కూడా సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ డా. జి సృజన, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. శ్రీదేవి, జెడ్పీ సీ.ఈ.వో. రమణమూర్తి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తెలుగు మ్యూజియం సందర్శన గర్వంగా ఉంది

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్





వీఎంఆర్డీఏ: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ బుధవారం కైలాసగిరి పై నున్న తెలుగు మ్యూజియంను సందర్శించారు. ఈ మ్యూజియం ఎంతగానో ఆకట్టుకుందని సందర్శించడం చాలా గర్వంగా ఉందని అన్నారు. రివాల్వింగ్ డయాస్ పై కూర్చుని శాతవాహనుల కాలం నుండి ఆధునిక యుగం వరకు తెలుగు వారి చారిత్రక వైభవాన్ని చాయా చిత్ర, దృశ్య, శ్రవణ, ధ్వని ద్వారా ఆద్యంతం తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. తెలుగు మ్యూజియం సందర్శన మంచి అనుభూతినిచ్చిందని అభిప్రాయపడ్డారు. కైలాసగిరి పై కూర్చుని సిటి వ్యూ తిలకించారు. అనంతరం డా. వై.ఎస్.ఆర్ సెంట్రల్ పార్క్ లోనున్న సిటి సెంట్రల్ పార్క్ లో , ఉన్న యోగా కేంద్రం, సైకిల్ ట్రాక్, వాకింగ్ ట్రాక్ ,చిల్డ్రన్ పార్క్, మ్యూజికల్ ఫౌంటెన్, బొన్సై మొక్కలను వీక్షించారు. వి ఎం ఆర్ డి ఏ ఆధ్వర్యం లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. కళాకారులతో ఫోటోలు దిగి వారి నృత్యాలను అభినందించారు. గవర్నర్ వెంట గవర్నర్ కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా, సంయుక్త కార్యదర్శి అర్జున రావు, వి ఏం ఆర్ డి ఏ కమిషనర్ పి.కోటేశ్వర రావు, సంయుక్త కలెక్టర్ ఎల్.శివ శంకర్, ట్రైనీ కలెక్టర్ ప్రతిష్ఠ, వి ఎం ఆర్ డి ఏ సెక్రెటరీ ఏ.శ్రీనివాస్, విభాగాధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

# గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు ముమ్మరం

- వర్సిటీ సందర్శన, రక్తదాన శిబిరం ప్రారంభం
- సీమెన్స్ నైపుణ్యాభివృద్ధి కేంద్రం సందర్శన
- విద్యార్థులనుద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్
- వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్ర విశ్వకళాపరిషత్ : ఆంధ్ర విశ్వ విద్యాలయాన్ని రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ నేడు (గురువారం ఉదయం) సందర్శించ నున్నారు. సుమారు గంటన్నర సమయం ఆయన వర్సిటీలో గడపనున్నారు. గవర్నర్ పర్యటన వివరాలను వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి వెల్లడించారు. ఉదయం 11.30 గంటలకు గవర్నర్ ఏయూ పరిపాలనా భవనానికి చేరుకుంటారు. అక్కడ నుంచి బ్యాటరీ వాహనంలో వర్సిటీ జువాలజీ విభాగం, సైన్స్ కళాశాల, ఫ్యాకల్టీ క్లబ్, కామర్స్‌మేనేజ్‌మెంట్ విభాగం, ఐఐఎం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయం, ఫిజిక్స్ విభాగం, కెమిస్ట్రీ విభాగం, ఫార్మశీ కళాశాల మీదుగా ఏయూ వైద్యశాలకు చేరుకుంటారు. అక్కడ నిర్వహించే రక్తదాన శిబిరాన్ని గవర్నర్ ప్రారంభిస్తారు. అక్కడ నుంచి హాస్టల్స్ మీదుగా ఏయూ పరిపాలనా భవనం వద్దకు చేరుకుంటారు. గవర్నర్ పర్యటనలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పాల్గొంటున్నారు.

గవర్నర్ కాన్వాయ్ ఏయూ పరిపాలనా భవనం నుంచి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మీదుగా సీమెన్స్ నైపుణ్య శిక్షణ కేంద్రానికి చేరుకుంటుంది. అక్కడ గవర్నర్ కొద్దిసేపు సీమెన్స్ నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని సందర్శించి, విద్యార్థులకు అందించే శిక్షణ వివరాలను తెలుసుకుంటారు. అనంతరం వైవిఎస్ మూర్తి ఆడిటోరియంకు చేరుకుని మెక్కలు నాటుతారు. వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో విద్యార్థులను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. విశ్వవిద్యాలయం తరపును గవర్నర్‌ను సత్కరించడంతో కార్యక్రమం ముగుస్తుంది.

గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి బుధవారం ఉదయం వర్సిటీ ప్రిన్సిపాల్స్‌తో సమావేశమై వారికి తగిన సూచనలు ఇచ్చారు. గవర్నర్ పర్యటించే రహదారిలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఏర్పాట్లపై సెక్యూరిటీ, శానిటరీ విభాగం డీన్‌తో చర్చించారు. గవర్నర్ పర్యటనకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జివిఎంసీ, పోలీసు అధికారులతో సమన్వయం చేస్తూ అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. గవర్నర్ పర్యటన మెత్తం జిల్లా కలెక్టర్, అధికారులు పర్యవేక్షిస్తున్నారు. అతిథుల ఆహ్వానం తదితర అంశాలను ప్రోటోకాల్ అధికారి నిర్వహించడం జరుగుతోంది. రక్తదాన శిబిరాన్ని ఏయూ సహకారంతో రెడ్‌క్రాస్ సంస్థ నిర్వహిస్తోంది.

# అప్పన్నహుండీ ఆదాయం లెక్కింపు



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామి వారి హుండీ లెక్కింపు బుధవారం దేవస్థానం అధికారులు చేపట్టారు . భక్తులు 19 రోజులకు గాను కోటీ 22 లక్షల 2 వేల 109 రూపాయల భారీ ఆదాయం నగదు రూపంలో చేకూరగా బంగారం 0.083. 000 గ్రాములు, వెండి 09.050.000 కేజీ లు, విదేశీ కరెన్సీ యూఎస్ఏ 532 డాలర్లు, యూఏఈ 45 ధీరమ్స్, సింగపూర్ 22 డాలర్లు, బాంక్ అఫ్ మలేషియా 32 ఆర్ఎం, ఒమన్ 2 రియాద్స్ చేకూరాయి. ఈ లెక్కింపు కార్యక్రమం దేవస్థాన ఈఓ కె .రామచంద్ర మోహన్ పర్యవేక్షణలో సిబ్బంది మరియు స్వచ్ఛంద సేవకులు తదితరులు లెక్కింపులో పాల్గొన్నారు.

# తూర్పు నౌకాదళాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ గవర్నర్




విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గౌరవ బిశ్వభూషణ్ హరిచందన్ తూర్పు నౌకాదళాన్ని అధికారికంగా సందర్శించారు.

ఐఎన్ఎస్ డేగలో వైస్ అడ్మిరల్ అతుల్ కుమార్ జైన్, ఫ్లాగ్ ఆఫీసర్ కమాండర్-ఇన్-చీఫ్, తూర్పు నౌకాదళంలోని గవర్నర్‌ను కలిశారు. తూర్పు నౌకాదళ, ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ -ఇన్-చీఫ్ వారు గవర్నర్‌కు తూర్పు నౌకాదళ, భారత నౌకాదళ పని తీరును వివరించారు.

బిశ్వభూషణ్ హరిచందన్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా ఆయన తూర్పు నౌకాదళాన్ని సందర్శించారు.

## కోచ్ పదవికి భారత మాజీ క్రికెటర్ దరఖాస్తు

ముంబయి: మాజీ క్రికెటర్ లాల్‌చంద్ రాజ్‌పుత్ టీమిండియా ప్రధాన కోచ్ పదవికి దరఖాస్తు చేశారు. కెనడాకు వెళ్తూ మార్గమధ్యంలో దుబాయ్ విమానాశ్రయం నుంచి బీసీసీఐకి దరఖాస్తు పంపించారు. ప్రస్తుతం ఆయన జింబాబ్వే కోచ్‌గా పనిచేస్తున్నారు.

ఇప్పుడు ఆ జట్టుపై ఐసీసీ సస్పెన్షన్ వేటు వేయడంతో భారత జట్టుకు సేవలు అందించాలని ఆయన కోరుకుంటున్నారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com